## బడిలో ఉండాల్సిన ఆస్పత్రి పిల్లలు పడకలపై ఉన్నారు..?





# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd


## ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయకపోతే ఎంఐఎం ఊరుకోదు





Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక - 354 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 07 రూ - 03/- బుధవారం 18 డిసెంబర్ 2024


### ఒకే దేశం.. ఒకే ఎన్నికల బిల్లుకు

# లోక్‌సభ అనుమతి



**న్యూఢిల్లీ,డిసెంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** 'ఒకే దేశం, ఒకే ఎన్నిక' బిల్లును జాయింట్ పార్ల మెంట్ కమిటీకి పంపడానికి లోక్‌సభ అను మతించింది. బిల్లును జేపీసీకి పంపడంపై లోక్‌స భలో ఓటింగ్ నిర్వహించగా అనుకూ లంగా 220 ఓట్లు, వ్యతిరేకంగా 149 ఓట్లు వచ్చాయి. దాంతో బిల్లును జేపీసీకి పంపేందుకు లోక్‌సభ ఆమో దం లభించినట్లైంది. పార్లమెంట్ నూతన భవనంలో తొలిసారి ఎలక్ట్రానిక్ ఓటింగ్ విధానం ద్వారా ఓటింగ్ నిర్వహించారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్‌పై అనుమానం ఉన్న వాళ్లు ఓటింగ్ స్లిప్‌లతో క్రాస్ చెక్ చేసుకునేందుకు స్పీకర్ అనుమతించారు. దేశంలో లోక్‌సభతో పాటే వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఒకేసారి ఎన్నికల నిర్వహించడం కోసం వన్ నేషన్, వన్ ఎలక్షన్ బిల్లును తీసుకొచ్చారు. ఇది 129వ రాజ్యాంగ సవరణ బిల్లు. కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జు న్‌రామ్ మేఘ్‌వాల్ ఇవాళ ఉదయం వన్ నేషన్, వన్ ఎలక్షన్ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అనంతరం బిల్లుపై సంపూర్ణ అధ్యయనం కోసం జేపీసీ పంపాలని భావిస్తున్నట్లు ప్రతిపాదించారు. ఆ ప్రతిపాదనపై ఓటింగ్ నిర్వహించగా మెజారిటీ సభ్యులు అనుకూలంగా ఓటు వేశారు. దాంతో బిల్లును జేపీసీకి పంపేందుకు లోక్‌సభ అనుమతి లభించినట్లయ్యింది.



# రూ.లక్ష కోట్లు అప్పు మేము చేయలేదు

- రూ.52 వేల కోట్లు మాత్రమే అప్పు తీసుకున్నాము
- గతం ప్రభుత్వం అప్పులకు వడ్డీలు కడుతున్నాం
- సివిల్ సప్లై బిల్లులు కూడా రూ.62 వేల కోట్లు అప్పు చేసిపెట్టారు
- ప్రస్తుతం రైతులు పండించిన ప్రతి పంటను కొంటున్నాం
- సకాలంలో రైతులకు బిల్లులు చెల్లిస్తున్నాం
- ఉచిత కరెంటు ఇస్తున్నామని డిస్కంలకు కూడా డబ్బులు చెల్లించలేదు
- గతంలోని డిస్కం బిల్లులు కూడా మేమే చెల్లిస్తున్నాం
- ప్రతి శాఖలోనూ బకాయిలు ఉంచారు
- శాసనసభలో డిప్యుటీసిఎం భట్టి విక్రమార్క వెల్లడి

**హైదరాబాద్,డిసెంబర్ 17(పిసిడబ్ల్యూ న్యూస్):** అసెంబ్లీ మంగళవారం వాడివేడిగా సాగింది. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అసెంబ్లీ భగ్గుమనడంతో, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆందోళనలకు దిగారు. ఈసారి భట్టి విక్రమార్క తనదైన శైలిలో విరుచుకు పడడంతో చర్చ లో దుమారం లేచింది. రైతు కూలీల కోసం భూమి లేని వారికి ఏడాదికి రూ. 12 వేలు పథకంను ప్రభుత్వం ప్రవేశపెడుతున్న విషయం తెలిసిందే. ఈ పథకం అమల్లోకి తెచ్చేందుకు సీఎం రేవంత్ సర్కార్ అంతా సిద్ధం చేస్తోంది. ఈ విషయాన్ని ఖమ్మం పర్యటనలో ఉన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. మీరు రైతులకే పథకాలు వర్తింప జేస్తున్నారు, రైతు కూలీలకు ఏమి లేవా అనడంతో భట్టి ఖమ్మంలో ఏ మాట చెప్పాల్సి వచ్చింది. అయితే ఇదే విషయంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రివిలేజ్ మోషన్ చేయాలంటూ గగ్గోలు పెట్టారు. ఈ విషయంపై స్పందించిన భట్టి విక్రమార్క మైక్ అందుకొని మాటలకు పదును పెట్టారు. ఏమి మీ భూస్వామ్య రాజ్యం,


వివరాలు 2లో


# ఐదో ఆర్థికశక్తిగా ఎదిగిన భారత్

- 55 ఏళ్ల కాంగ్రెస్ ఏలుబడిలో 77సార్లు సవరణలు
- కాంగ్రెస్‌కు ప్రజలు తగిన బుద్ధి చెప్పారు
- సర్దార్ వల్లనే దేశం ఐక్యంగా ఉంది
- రాజ్యసభలో చర్చలో హోంమంత్రి అమిత్ షా



**న్యూఢిల్లీ,డిసెంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** మనల్ని పాలించిన బ్రిటన్‌ను అధిగమించి భారత్ ప్రస్తుతం ఐదో ఆర్థికశక్తిగా అవతరించిందని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా గుర్తు చేశారు. కాంగ్రెస్ 55 ఏళ్ల పాలనలో 77 సార్లు రాజ్యాంగ సవరణ జరిగిందన్నారు. ఎన్నికల్లో ఓడిపోతామన్న భయంతో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా నియోజకవర్గాల సంఖ్యను పెంచేశారని ఆరోపించారు. రాజ్యసభలో రాజ్యాంగంపై జరిగిన చర్చ సందర్భంగా అమిత్ షా మాట్లాడారు. ప్రజాస్వామ్యానికి రాజ్యాంగం మరింత బలం చేకూర్చిందని అన్నారు. నియ ంతృత్వ అహంకారంతో విర్రవీగిన కాంగ్రెస్‌కు ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు. కళ్లద్దాలు పరాయి దేశానివైతే.. భారతీయత ఎప్పటికీ కనిపించదంటూ రాహుల్ గాంధీకి చురకలు అంటించారు. రాజ్యాంగం కల్పించిన వాక్ స్వాతంత్య్రపు హక్కును కాలరాసేందుకు అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ హయాంలో రాజ్యా ంగ సవరణ చేశారని మండిపడ్డారు. భారత్ ఎప్పటికీ స్వతంత్ర ఆర్థిక శక్తిగా ఎదగలేదంటూ చెప్పిన హస్తం పార్టీకి దేశ ప్రజలు తగిన బుద్ధి చెప్పారని అమిత్‌షా అన్నారు.దేశాన్ని ఏకం చేసేందుకు సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషిని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రశంసించారు. ఆయన వల్లే దేశం ఇవాళ ఐక్యంగా ఉందన్నారు. అప్పట్లో


వివరాలు 2లో


# అవినీతి ఆరోపణలపై కూడా చర్చకు రెడీ

- ఈ-కార్ రేస్ అంశంపై కూడా చర్చకు సిద్ధమే
- దమ్ముంటే ప్రజా సమస్యలపై అసెంబ్లీలో చర్చ పెట్టాలి
- అసెంబ్లీ సమావేశాలు 15 రోజులు నిర్వహించాలి
- 100 శాతం రుణమాఫీ నిజమైతే రాజకీయ సన్యాసం చేస్తా
- రేవంత్ కు ఓటేసినందుకు కొడంగల్ ప్రజలు బాధపడుతున్నారు
- రేవంత్ రెడ్డి దొంగ హామీలు ఇచ్చారు
- రాహుల్ గాంధీ నుంచి కాంగ్రెస్ నేతలు చెప్పినవన్నీ అబద్ధాలే
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు



**హైదరాబాద్,17 (పిసిడబ్ల్యూ న్యూస్):** అసెంబ్లీ సమావేశాలను 15 రోజులు నిర్వహించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని అన్ని సమస్యలపై చర్చించేందుకు సిద్ధమని తెలిపారు. అవినీతి ఆరోపణలపై కూడా చర్చకు రెడీ అని పేర్కొన్నారు. ఈ - కార్ రేస్ అంశంపై కూడా చర్చకు సిద్ధమేనని స్పష్టం చేశారు. దమ్ముంటే ప్రజా సమస్యలపై అసెంబ్లీలో చర్చ పెట్టాలని డిమాండ్ చేశారు. లగచర్ల రైతులనే కాదు.. సోషల్‌మీడియాలో పోస్టులు పెట్టిన వారిని కూడా అరెస్టు చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. సోషల్


వివరాలు 2లో




# నల్లరంగు దుస్తులు ధరించి బీఆర్ఎస్ ఎమ్మెల్యే వినూత్న నిరసన

**హైదరాబాద్,డిసెంబర్ 17(పిసిడబ్ల్యూ న్యూస్):** లగచర్ల రైతులకు సంఘీభావంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే వినూత్న పద్ధతిలో నిరసన తెలిపారు. నల్ల రంగు అంగీలు, చేతులకు బేడీలు వేసుకుని ఎమ్మెల్యేలు అసెంబ్లీకి హాజరయ్యారు. ఇదేమి రాజ్యం.. ఖాకీ రాజ్యం.. దోపిడి రాజ్యం, లాఠీ రాజ్యం.. లూఠీ రాజ్యం, రైతు లకు సంకెళ్లా సిగ్గు సిగ్గు అంటూ అసెంబ్లీ లాబీల్లో నినాదాలు చేశారు. లగచర్ల రైతులకు రాష్ట్ర ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా శాసన మండలి సభ్యులు కూడా మండలిలో నల్లరంగు దుస్తులు ధరిం చి నిరసన తెలిపారు. అంతకుముందు పరిశ్రమల పేరుతో బలవంతపు భూసేకరణ, రైతుల అరెస్టుపై బీఆర్ఎస్ వాయిదా తీర్మానం ఇచ్చింది. ఈ అంశాలపై సభలో చర్చించడానికి అనుమతించాలంటూ స్పీకర్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ వాయిదా తీర్మానం అందజేశారు.



# హైడ్రా ఏర్పాటుకు ముందు అనుమతులుంటే సరే

- వాటి జోలికి వెళ్లబోమన్న కమిషనర్ రంగనాథ్
- చెరువుల పరిసరాల్లో వ్యర్థాలు నింపితే చర్యలు




# వినూత్న రీతిలో ప్రియాంక గాంధీ నిరసన



**న్యూఢిల్లీ,డిసెంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** పార్లమెంట్‌కు కొత్తగా ఎన్నికైన కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా పలు అంశాలపై వినూత్న రీతిలో నిరసన తెలుపుతున్నారు. నిన్న 'పాలస్తీనా' బ్యాగ్‌తో పార్లమెంట్‌కు హాజరైన ప్రియాంక.. మంగళవారం 'బంగ్లాదేశ్' బ్యాగ్‌తో దర్శనమిచ్చారు. బంగ్లాదేశ్‌లో హిందూ మైనారిటీలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు 'బంగ్లాదేశ్ మైనారిటీల పక్షాన నిలవండి' అంటూ రాసి ఉన్న బ్యాగ్‌తో పార్లమెంట్‌కు వచ్చారు. విపక్ష పార్టీలకు చెందిన ఎంపీలు సైతం ఇదే బ్యాగ్‌తో పార్లమెంట్‌కు వచ్చారు. ఈ సందర్భంగా పార్లమెంట్ ఆవరణలో నిరసన తెలిపారు.

# విద్యార్థులను స్థానికులుగా పరిగణించాలి

- జీవో 140ని సవరించాలి
- ఎంబీబీఎస్?, బీడీఎస్? విద్యార్థులకు హైకోర్టులో ఊరట
- రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ



## రూ.లక్ష కోట్లు అప్పు మేము చేయలేదు

(మొదటి పేజీ తరువాయి)

తట్టుకోలేక పోతున్నారా, రైతులతో పాటు కూలీలకు తాము పథకాలు ప్రవేశ పెడుతున్నామన్నారు. అది కూడా ఓర్వలేక బీఆర్ఎస్ పథకం అమలుకు అడ్డు తగిలేందుకు విశ్వ ప్రయత్నం చేస్తుందన్నారు. అలాగే పదేళ్ల అప్పులు మిగిల్చి, ఇప్పుడు కాంగ్రెస్ సుపరిపాలన అందించడం ఏమాత్రం బీఆర్ఎస్ కు రుచించడం లేదని భట్టి ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ రూల్స్ బుక్ పై భట్టి మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అసెంబ్లీ రూల్స్ బుక్ ను ఇష్టారీతిన మార్చిందని, ఆ రూల్స్ ఇప్పటికీ అమలవుతున్నాయన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అసెంబ్లీలో ప్లకార్డులు ప్రదర్శించరాదని రూల్స్ మార్చారని, కానీ ఇప్పుడు మాత్రం బీఆర్ఎస్ రూల్స్ పాటించడం లేదన్నారు. నాడు మీ స్వార్థం కోసం ఎన్ని మార్పులైనా చేస్తారు, నేడు ప్రభుత్వం మారితే అవి పాటించరా అంటూ భట్టి ప్రశ్నించారు.

## ఐదో ఆర్థికశక్తిగా ఎదిగిన భారత్

(మొదటి పేజీ తరువాయి)

ఆయన చేసిన కృషి వల్లే భారత్ మహోన్నత దేశంగా ఆవిర్భవించిందన్నారు. ఒక్క రక్తపు బొట్టు కూడా చిందించకుండా బ్రిటిష్ వారి నుంచి అధికార మార్పిడి జరిగిందన్నారు. ప్రతిపక్ష కాంగ్రెస్‌పై అమిత్ షా విమర్శలతో విరుచుకుపడ్డారు. వెనుకబడిన వర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ కృషి చేయలేదని, మోదీ ప్రభుత్వం వచ్చిన తర్వాతే వారికి అపన్నహస్తం అందించారని అమిత్ షా పేర్కొన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే ముస్లిం మహిళల హక్కులను ఏళ్ల తరబడి కాలరాశారని విమర్శించారు. ప్రజల అభిమానాన్ని పొందలేక..ఎన్నికల్లో ఓడిపోయి.. ఈవీఎంలను తప్పుబట్టడం సిగ్గుచేటన్నారు. హరియాణా, మహారాష్ట్ర ఎన్నికల్లో ఓటమికి కారణం ఈవీఎంలే అని చెప్పిన కాంగ్రెస్.. ఝార్ఖండ్ గురించి ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు.

## గుజరాత్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

- ట్రక్కును ఢీకొన్న ప్రైవేట్ బస్సు

- ఆరుగురు మృత్యువాత

**గాంధీనగర్,డిసెంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** గుజరాత్ రాష్ట్రంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. భావ్‌నగర్ జిల్లాలోని జాతీయ రహదారిపై డంపర్ ట్రక్కును ఓ ప్రైవేట్ బస్సు బలంగా ఢీ కొట్టింది. ఈ ఘటనలో పలువురు ప్రాణాలు కోల్పోయారు. మంగళవారం ఉదయం 6 గంటల సమయంలో ట్రాపాజ్ గ్రామ సమీపంలో ఈ ఘటన చోటు చేసుకుంది. భావ్‌నగర్ నుంచి మహువ వైపు వెళ్తున్న బస్సు.. డంపర్ ట్రక్కును వెనుకనుంచి బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆరుగురు ప్రాణాలు కోల్పోగా.. సుమారు 10 మంది గాయపడినట్లు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ హర్షద్ పటేల్ తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు.

## బడిలో ఉండాల్సిన ఆస్పత్రి పిల్లలు పడకలపై ఉన్నారు..?

● కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ హరీశ్‌రావు

**హైదరాబాద్,డిసెంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వ పాఠశాలలన్నీ అధ్వాన్నంగా మారాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. బడిలో ఉండాల్సిన పిల్లలు.. అనారోగ్యంతో ఆస్పత్రి పడకలపై ఉంటున్నారని హరీశ్‌రావు మండిపడ్డారు. ఖమ్మం జిల్లా దానవాయిగూడెం బీసీ వెల్ఫేర్ హాస్టల్‌లో చోటు చేసుకున్న ఘటనపై హరీశ్‌రావు స్పందించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం ఖమ్మం జిల్లా దానవాయిగూడెం బీసీ వెల్ఫేర్ హాస్టల్‌లో చదువుతున్న విద్యార్థిని ప్రాణాల మీదికి తెచ్చింది. మార్చి నుంచి నవంబర్ వరకు లక్ష్మీ భవానీ కీర్తి అనే విద్యార్థిని 15 సార్లు ఎలుకలు కొరికితే అధికారులు ఏం చేసున్నట్లు? అనేక సార్లు ఆస్పత్రికి వచ్చినా ఎందుకు సరైన వైద్యం అందించలేదు. తీవ్ర అనారోగ్యం పాలై మంచం పడితే అధికారులు ఏం చేస్తున్నట్లు? ఇది అత్యంత అమానవీయ ఘటన అని హరీశ్‌రావు పేర్కొన్నారు. అనేకసార్లు రేబిస్ వ్యాక్సిన్ ఇవ్వడం వల్ల కాళ్లు చచ్చు పడిపోయిన దారుణమైన పరిస్థితి. గురుకులాల్లో ఇంత దారుణమైన పరిస్థితులు ఉంటే, గురుకుల బాటతో పేరుతో ఒక్కరోజు ప్రచారం చేసి చేతులు దులుపుకున్నారు. కాంగ్రెస్ పాలనలో బడిలో పాఠాలు వినాల్సిన పిల్లలు, అనారోగ్యంతో ఆసుపత్రి పడకలపైకి చేరుతుండడం ఆందోళన కలిగిస్తున్నది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని, తీవ్రంగా అనారోగ్యం పాలైన లక్ష్మీ భవానీ కీర్తిని నిమ్స్ ఆసుపత్రికి తరలించి అత్యుత్తమ వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఎలుకలు కొరికిన ఇతర విద్యార్థుల ఆరోగ్యాలు సంరక్షించాలని, మంచి వైద్యం అందించాలని కోరుతున్నామని హరీశ్‌రావు పేర్కొన్నారు.



## అవినీతి ఆరోపణలపై కూడా చర్చకు రెడీ

(మొదటి పేజీ తరువాయి)

మీడియాలో పోస్టులు పెడితే పీడీ యాక్ట్ పెడతామని బెదిరిస్తున్నారని అన్నారు. కొడంగల్ రైతులు కూడా రేవంత్ రెడ్డికి ఓటేశామని బాధపడుతున్నారని కేటీఆర్ అన్నారు. పట్నం నరేందర్ రెడ్డి, లగచర్ల రైతులను అరెస్టు చేసి 35 రోజులైందని తెలిపారు. నాంపల్లి కోర్టులో లగచర్ల రైతులు, పట్నం నరేందర్ రెడ్డి కేసులపై వాదనలు ముగిశాయని చెప్పారు. మనకు అనుకూలంగా తీర్పు రాకుంటే హైకోర్టు, సుప్రీంకోర్టుకు కూడా వెళదామని స్పష్టం చేశారు. లగచర్ల రైతులకు న్యాయం జరిగేవరకు సర్కార్‌ను వదిలిపెట్టమని హెచ్చరించారు. కొడంగల్‌లో రేవంత్ రెడ్డిని తుక్కుతుక్కుగా ఓడించే సత్తా పట్నం నరేందర్ రెడ్డికి ఉందని కేటీఆర్ తెలిపారు. నరేందర్ రెడ్డి గుండె ధైర్యానికి సెల్యూట్ చేయాలని అన్నారు. రేవంత్ రెడ్డి ఏడాది కింద రాష్ట్రమంతటా తిరిగి దొంగ హామీలు ఇచ్చారని కేటీఆర్ విమర్శించారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలపై చర్చకు ఎక్కడికైనా సిద్ధమని స్పష్టం చేశారు. రూ.2లక్షల రైతు రుణమాఫీ ఎక్కడైనా పూర్తయ్యిందా అని ప్రశ్నించారు. దీనిపై చర్చకు వస్తారా అని సవాలు విసిరారు. ఒక్క ఊళ్లో అయినా వంద శాతం రైతు రుణమాఫీ చేసినట్లు చూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటానని తెలిపారు. ఏడాది కడుపు కట్టుకుంటే 49 కోట్లు మాఫీ చేస్తామని రేవంత్ బీరాలు పలికారని అన్నారు. కానీ ఇప్పటివరకు రైతుల ఖాతాలో 13 కోట్లకు మించి పడలేదని చెప్పారు. వానాకాలంలో రైతుభరోసాను ఎగ్గొట్టిందని మండిపడ్డారు. బీఆర్ఎస్ ఇచ్చిన రూ.10వేల రైతుబంధు కూడా ఇవ్వడం లేదని అన్నారు. రాహుల్ గాంధీ నుంచి మొదలుపెడితే కాంగ్రెస్ నేతలు చెప్పినవన్నీ అబద్ధాలే అని కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్‌కు ఓటేసినందుకు ప్రజలు ఇప్పుడు బాధపడుతున్నారని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దించేందుకు ఏదైనా ఉపాయం ఉందా అని ప్రజలంతా అడుగుతున్నారని తెలిపారు. నీలి రంగు నక్కను ఎప్పుడు వదిలించుకుందామా అని తెలంగాణ సమాజం ఎదురుచూస్తోందని తెలిపారు. రోషం ఉన్నవాడైతే ప్రజల తిట్లకు రేవంత్ రెడ్డి ఎప్పుడో చచ్చిపోతుండే అని ఎద్దేవా చేశారు.

## హైడ్రా ఏర్పాటుకు ముందు అనుమతులుంటే సరే

● వాటి జోలికి వెళ్లబోమన్న కమిషనర్ రంగనాథ్

● చెరువుల పరిసరాల్లో వ్యర్థాలు నింపితే చర్యలు

**హైదరాబాద్,డిసెంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** చెరువులను చెరపట్టి, ప్రభుత్వ భూములను కొల్లగొట్టి అక్రమ కట్టడాలను నిర్మించిన అక్రమార్కులకు హడలెత్తిస్తోన్న హైడ్రా సంచలన నిర్ణయం తీసుకుంది.. హైడ్రా ఏర్పాటుకు ముందు అనుమతులు తీసుకుని కట్టుకున్న నిర్మాణాల జోలికి వెళ్లబోమని హైడ్రా కమిషర్ రంగనాథ్ కీలక ప్రకటన చేశారు.. హైడ్రా ఏర్పాటుకు ముందు అనుమతి తీసుకున్న, నిర్మించుకున్న ఇళ్లను కూల్చబోము అంటూ మరోసారి స్పష్టత ఇచ్చారు. జూలై తర్వాత నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన ఇళ్లపై చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. చెరువు చుట్టు పక్క ప్రక్కల ప్రాంతాల్లో నిర్మాణ వ్యర్థాలు డంప్ చేయకూడదని అంటూ హెచ్చరించారు. మంగళవారం హైడ్రా



కమిషనర్ రంగనాథ్ హైదరాబాద్ కూకట్‌పల్లిలో కాముని చెరువు, మైసమ్మ చెరువులను పరిశీలించారు. ఈ సందర్భంగా కాముని చెరువులో అక్రమ నిర్మాణాలపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు. హైడ్రా ఏర్పడిన తర్వాత జరిగిన ఆక్రమ నిర్మాణాలను మాత్రమే తొలగిస్తామన్నారు. 2024 జూలై నాటికే అక్కడ నివాసాలు వుంటే వాటి జోలికి హైడ్రా వెళ్లదని కమిషనర్ స్పష్టం చేశారు. ఈ నిబంధన వాణిజ్య సముదాయాలకు వర్తించదన్నారు. ప్రభుత్వ విభాగాల అనుమతులున్న నిర్మాణాల జోలికి కూడా హైడ్రా వెళ్లదంటూ క్లారిటీ ఇచ్చారు. కాముని చెరువు, మైసమ్మ చెరువు పరిసరాల్లో నివాసితులు చెరువులు కబ్జా కాకుండా చూడాలని స్థానికులకు విజ్ఞప్తి చేసారు. కాగా.. మూసాపేట, ఖైతలాపూర్ పరిధిలోని కాముని చేరువులో నిర్మాణ వ్యర్థాలతోపాటు మట్టిని నింపి కొంతమంది ఆక్రమిస్తున్నారని, చెరువులకు అనుసంధానంగా ఉండే కాలువలు కబ్జాకు గురైనట్లు ఫిర్యాదులు రావడంతో హైడ్రా కమిషనర్ క్షేత్ర స్థాయిలో పర్యటించి.. అక్కడి పరిస్థితులను పరిశీలించారు. కాముని చెరువులో మట్టిపోసినవారిని వదిలిపెట్టమని హెచ్చరించారు. సర్కారు విధానాలకు అనుగుణంగా చెరువుల పరిరక్షణ కోసం పనిచేస్తున్నాం. పేదల జోలికి హైడ్రా మాత్రం రాదు. వాళ్ల ఇళ్లను కూల్చేస్తామనే ప్రచారాలను అస్సలు నమ్మొద్దని రంగనాథ్ విజ్ఞప్తి చేశారు.

## విద్యార్థులను స్థానికులుగా పరిగణించాలి

● జీవో 140ని సవరించాలి

● ఎంబీబీఎస్?, బీడీఎస్? విద్యార్థులకు హైకోర్టులో ఊరట

● రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ

**హైదరాబాద్,డిసెంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఎంబీబీఎస్?, బీడీఎస్? విద్యార్థులకు హైకోర్టు బిగ్? రిలీఫ్?ను కల్పించింది. ఇతర రాష్ట్రాల్లో ఉన్నతమైన వైద్యవిద్య కోసం వెళ్లి చదువునభ్యసించిన తెలంగాణ విద్యార్థులను స్థానికులుగా పరిగణించాలని ధర్మాసనం పేర్కొంది. ఈ నేపథ్యంలో జీవో 140ని సవరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ ఏడాది ఎంబీబీఎస్, బీడీఎస్ సీట్ల కోసం అప్లై చేసుకునే విద్యార్థులలో ఇంటర్ చదువుకు ముందు వరుసగా నాలుగేళ్లు తెలంగాణ రాష్ట్రంలో చదివిన వారినే స్థానికులుగా పరిగణించేలా ప్రభుత్వం జీవో నెంబర్? 33ను జారీ చేసింది.



దీనిపై కొందరు బాధితులు అప్పుడే హైకోర్టును ఆశ్రయించారు. విచారణ చేపట్టిన ధర్మాసనం స్థానికతకు సంబంధించిన రూల్స్? అండ్? రెగ్యులేషన్స్?ను కొత్తగా రూపొందించాలని న్యాయస్థానం ప్రభుత్వాన్ని ఆదేశించింది.హైకోర్టు ఆదేశాలపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశంలో అత్యున్నత ధర్మాసనమైన సుప్రీం కోర్టును ఆశ్రయించింది. ఈ నేపథ్యంలో విచారణ జరిపిన సుప్రీంకోర్టు గతంలో జరిగిన కౌన్సెలింగ్ ప్రక్రియకు అనుమతించింది. కోర్టులో పిటిషన్? వేసిన 135 మంది వైద్య విద్యార్థులకు కౌన్సెలింగ్‌లో పాల్గొనేందుకు అవకాశం కల్పించాలని ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు ఉత్తర్వులను కూడా పరిగణనలోకి తీసుకోవాలంది. సుప్రీంకోర్టు తీర్పుపై ప్రభుత్వం న్యాయశాఖ సమీక్ష చేసింది. న్యాయస్థానం సూచనల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఆ విద్యార్థులను కౌన్సెలింగ్‌కు అనుమతించింది. కోర్టును ఆశ్రయించిన 135 మంది విద్యార్థుల మెరిట్ జాబితాను ప్రత్యేకంగా మరోసారి విడుదల చేసింది.తెలంగాణలో ప్రస్తుతం 34 ప్రభుత్వ మెడికల్ కాలేజీలలో 4,090 ఎంబీబీఎస్ సీట్లు ఉన్నాయి. వాటిలో 15 శాతం సీట్లు ఆలిండియా కోటా కింద భర్తీ అవుతున్నాయి. మిగిలిన సీట్లు తెలంగాణ రాష్ట్ర విద్యార్థులకే కౌన్సెలింగ్‌లో అందుబాటులో ఉంటాయి. వీటికి అదనంగా ప్రైవేటు కళాశాలల్లో మరో 4,810 సీట్లు ఉన్నాయి. వీటిలో సగం కన్వీనర్ కోటా కింద భర్తీ అవుతాయి. మిగిలినవి బీ, సీ కేటగిరీ సీట్లుగా అందుబాటులో ఉన్నాయి.

## మూడు రోజుల్లో.. మూడు బిల్లులు

**హైదరాబాద్,డిసెంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** అసెంబ్లీ శీతాకాల సమావేశాలు మూడో రోజుకు చేరాయి. మంగళవారం ఉదయం 10 గంటలకు ప్రారంభం కానున్నాయి. ముందుగా ప్రశ్నోత్తరాలు కొనసాగనుంది. ఆ తర్వాత మూడు కీలక బిల్లులు ప్రభుత్వం సభలో ప్రవేశపెట్టనుంది. వాటిలో యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ, తెలంగాణ యూనివర్సిటీల చట్ట సవరణ, జీఎస్టీ చట్ట సవరణ బిల్లులు ఉన్నాయి. బిల్లుల ఆమోదం కోసం సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశ పెట్టనున్నారు. అదేవిధంగా టూరిజం పాలసీపై లఘు చర్చ జరగనుంది. కాగా, అసెంబ్లీ సమావేశాలు వాడీవేడిగా జరుగుతున్నాయి. లగచర్లలో పోలీసుల దౌర్జన్యకాండ, గిరిజన రైతులపై థర్డ్ డిగ్రీ, రైతుకు బేడీలు వేసిన ఘటనను నిరసిస్తూ సోమవారం బీఆర్ఎస్ సభ్యులు చేసిన ఆందోళనలతో ఉభయసభలు దద్దరిల్లాయి. బాధిత రైతులకు న్యా యం జరిగేదాకా కాంగ్రెస్ సర్కార్‌ను వదిలేది లేదని గులాబీ పార్టీ హెచ్చరించింది. బీఏసీ సమావేశం తర్వాత మధ్యాహ్నం రెండున్నరకు శాసనసభ సమావేశం కాగానే పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పర్యాటక బిల్లుపై చర్చ ప్రారంభించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ సభ్యులు ముందుగా లగచర్ల గిరిజన రైతులపై పోలీసులు సాగించిన దమనకాండపై చర్చించేందుకు అనుమతించాలని పట్టుబట్టారు. ప్లకార్డులు ప్రదర్శిస్తూ లగచర్ల రైతులపై పోలీసు దౌర్జన్యకాండను నిరసిస్తూ ఆందోళన చేపట్టారు. ఈ అంశంపై తాము ఇచ్చిన వాయిదా తీర్మానాలను ఆమోదించి చర్చ చేపట్టాలని డిమాండ్ చేశారు. లగచర్లలో ఫార్మా పేరిట ప్రభుత్వ నిర్బంధ భూసేకరణను ప్రతిఘటించిన అమాయక గిరిజన రైతులపై సర్కార్ నిర్బంధకాండ, పోలీసుల థర్డ్ డిగ్రీ ప్రయోగం, నెల రోజులుగా వారిని జైళ్లలో బంధించిన అంశంపై చర్చ కోసం బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు వాయిదా తీర్మానం ఇచ్చారు. దీనిని తిరస్కరిస్తున్నట్టు స్పీకర్ ప్రకటించడంతో బీఆర్ఎస్ సభ్యులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. 'ఇదేమి రా జ్యం ఇదేమి రాజ్యం.. దొంగల రాజ్యం దోపిడి రాజ్యం' 'నహీచలేగా నహీచలేగా.. తానాషాహీ నహీచలేగా' 'నహీచలేగా నహీచలేగా.. లాఠీ లూటీ నహీచలేగా' అంటూ పెద్దపెట్టున నినదించారు. శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు జోక్యం చేసుకుంటూ, విపక్ష సభ్యులు సభాసంప్రదాయాలు పాటించాలని కోరారు. ఆందోళన విరమించాలని, మాట్లాడే అవకాశం కల్పిస్తామని సభాపతి సూచించారు. బీఆర్ఎస్ సభ్యులు ఆందోళన కొనసాగించడంతో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రూల్ బుక్‌లోని అంశాలను చదివి వినిపించారు. సభలో నినాదాలు చేయడం, ప్లకార్డులు ప్రదర్శించడం నిబంధనలకు విరుద్ధమని చెప్పారు. అయినా బీఆర్ఎస్ సభ్యులు ఆందోళన కొనసాగించడంతో నిరసన మధ్యనే మంత్రి జూపల్లి ప్రసంగం కొనసాగించాలని స్పీకర్ సూచించారు. విపక్ష సభ్యుల వద్ద ఉన్న ప్లకార్డులను తీసుకోవాలని మార్షల్స్‌కు స్పీకర్ ఆదేశించారు. మార్షల్స్ దగ్గరకు రావడంతో బీఆర్ఎస్ సభ్యులు స్పీకర్ పోడియంవైపు దూసుకెళ్లారు. బీఆర్ఎస్ సభ్యుల నినాదాలు, ప్లకార్డులు తీసుకునేందుకు మార్షల్స్ ప్రయత్నించడంతో కాసేపు ఉద్రిక్తత ఏర్పడింది. దీంతో సభను స్పీకర్ మంగళవారానికి వాయిదా వేశారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయకపోతే ఎంఐఎం ఊరుకోదు

● ఆందోళన చేయటానికి సిద్ధంగా ఉన్నాం : అక్బరుద్దీన్ ఓవైసీ



**హైదరాబాద్,డిసెంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోతే ఎంఐఎం ఊరుకోదు అని ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ హెచ్చరించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని బకాయిలను బీఆర్ఎస్ ప్రభుత్వం చెల్లించింది. బీఆర్ఎస్ పెట్టిన బకాయిలను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లించాల్సిందే అని ఓవైసీ డిమాండ్ చేశారు. శాసనసభలో జీరో అవర్ సందర్భంగా ఎమ్మెల్యే ఓవైసీ ఫీజు రీయింబర్స్‌మెంట్ అంశాన్ని ప్రస్తావించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయకపోవడం వల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థులు, కాలేజీల యాజమాన్యాలు తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ నిధుల విడుదల చేయకపోవడంతో 7 లక్షల మంది విద్యార్థులు ప్రతి ఏడాది నష్టపోతున్నారు. ఈ నిధులు విడుదల కాకపో వడంతో విద్యార్థులకు యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. విద్యార్థుల వద్ద ఫీజులు వసూలు చేసి కాలేజీలు నడుపుతున్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఆగిపోవడం కారణంగా.. 20 లక్షల మంది విద్యార్థులు తీవ్రంగా బాధపడుతున్నారు. 4 లక్షల మంది టీచింగ్ స్టాఫ్ సమయానికి జీతాలు పొందలేకపోతున్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం మరిచిపోవద్దు అని ఎమ్మెల్యే అక్బరుద్దీన్ సూచించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఆగిపోవడంతో చాలా కాలేజీలు మూతపడుతున్నాయి. ఏడాది కాలం నుంచి ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదు. ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌లు కూడా విడుదల చేయడం లేదు. ఇది బర్నింగ్ ఇష్యూ. దయచేసి అడుగుతున్నా.. సగంలో సగం అయినా నిధులు విడుదల చేయాలి. విద్యార్థుల జీవితాలతో ఎందుకు ఆడుకుంటున్నారు. ఏదో నోట్ చేసుకుంటున్నాం.. అని మంత్రులు చెప్పొద్దు. ఈ విషయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మరిచిపోవద్దు. తప్పకుండా నిధులు విడుదల చేయండి. ఫీజు రియింబర్స్‌మెంట్ చెల్లించడం ప్రభుత్వాల బాధ్యత. నిధులు విడుదల చేయకపోతే ఎంఐఎం పార్టీ ఆందోళనలు చేపడుతుంది. నిరసనలు వ్యక్తం చేస్తాం. అన్ని పార్టీలు మద్దతు పలకాల్సిన అవసరం ఉంది అని ఎమ్మెల్యే ఓవైసీ కోరారు. ఇక ఇదే అంశంపై మాట్లాడేందుకు బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రయత్నించగా, స్పీకర్ మైక్ ఇవ్వలేదు.

# తండాలను గ్రామ పంచాయతీలోనే కొనసాగించాలి

**● అసెంబ్లీలో మంత్రిని కోరిన ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు**



**హనుమకొండ ప్రతినిధి: డిసెంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** వర్ధన్నపేట మున్సిపల్ పరిధి లోని తండాలలో గత నా అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా తండ వాళ్ళ దగ్గరికి వెళ్తే.. వాళ్ళు మమ్మల్ని మున్సిపాలిటీలో నుంచి తీసి మా తండాలను గ్రామ పంచాయతీలు చేయాలని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కోరారు. తాను ఎన్నికల ముందు వారి అభ్యర్థిత్వాన్ని స్వీకరించానని, నేను గెలిచిన తర్వాత మీ పరిష్కరిస్తా హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ మేరకు బుధవారం అసెంబ్లీ సమావేశాల్లో తండావాసుల ప్రస్తావనపై మాట్లాడి గ్రామపంచాయతీ గా మార్చే విధంగా కృషి చేయాలని అసెంబ్లీ లో వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు సంబంధిత మంత్రి ని కోరారు. ఇచ్చిన మాట ప్రకారం అసెంబ్లీలో మా ప్రస్తావనపై మాట్లాడి గ్రామపంచాయతీలుగా తీర్చిదిదెందుకు కృషి చేస్తున్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కి తాండ వాసులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కృతజ్ఞతలు తెలియజేశారు.

# అక్రమ భూకబ్జాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలి

**● మత్తు పదార్థాల పట్ల యువతను మేల్కొల్పాలి**

**● ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్**



**నర్సంపేట, డిసెంబర్ 17, (పీసీడబ్ల్యూన్యూస్):** సమాజంలో పెరిగిపోతున్న అవినీతి అక్రమాలకు ప్రభుత్వ భూముల కబ్జాలకు వ్యతిరేకంగా పేదలను సమీకరించి యువత పోరాడాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ పిలుపునిచ్చారు. ఎంసీపీఐ(యు) ఆధ్వర్యంలో పట్టణ యూత్ సమావేశం బాధ్యులు బండారి మల్లేష్ అధ్యక్షతన నర్సంపేట ఓంకార్ భవన్ లో జరిగింది.దీనికి ముఖ్య అతిథిగా హాజరైన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ పెరిగిన జనాభా కనుగుణంగా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన పాలకులు పెట్టుబడి దారి వర్గాల కనుసన్నల్లో పనిచేస్తూ పాశ్చాత సంస్కృతిని పెంపొందిస్తూ విచ్చలవిడిగా మత్తు పానీయాలను డ్రగ్స్ అశ్లీల చిత్రాలను ప్రోత్సహిస్తూ యువతను తప్పుదోవ పట్టిస్తూ చెడు వ్యసనాల వైపు మళ్లిస్తున్నారని ఈ క్రమంలో యువత శక్తి మొత్తం నిర్వీర్యం అవుతున్నదని మరోవైపు అర్హులైన ప్రజలకు చెందాల్సిన ప్రభుత్వ అసైన్డ్ భూములను అంగ అర్థ బలం కలిగిన వ్యక్తులు ప్రభుత్వ అండదండలతో ఆక్రమించుకొని యదేచ్ఛగా అమ్మకాలు కొనుగోలు చేపడుతున్న పట్టించుకునే వారే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. నిలువ నీడ లేక పేదలకు వైపు ఇంటి స్థలాలు ఇండ్ల కోసం ఎదురు చూస్తుంటే విలువైన ప్రభుత్వ భూములను కబ్జా చేసి కోట్లు గడిస్తున్న వారికే ప్రభుత్వ యంత్రాంగం అండగా నిలుస్తున్నదని ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వ భూముల రక్షణకు యువతలో చేతన నింపేందుకు ప్రభుత్వ ఆస్తుల రక్షణకు పోరాటాలను నిర్మించాలని అందులో యువత ముందు పీఠాన నిలబడాలని పిలుపునిచ్చారు.పట్టణ నాయకులు ఈర్ల రాజు కసుబాల సతీష్ బెజ్జంకి రాజేష్ గడ్డం పవన్ కళ్యాణ్ రతన్ కుమార్ రాజు కుక్కల కార్తీక్ యాకయ్య రాజేష్ బాబా అఖిల్ పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఉద్యోగులకు సైబర్ నేరాల పట్ల జాగ్రత్తలు

**● డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ**





**నర్సంపేట, డిసెంబర్ 17 (పీసీడబ్ల్యూ న్యూస్):** నర్సంపేట డిపో ఆవరణలో ఉద్యోగులకు నర్సంపేట డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ ఆధ్వర్యంలో ఐ.రాజేంద్ర ప్రసాద్ (హైదరాబాద్ ) సైబర్ సెక్యూరిటీ అవర్నెస్ ట్రైనర్ డిపో ఉద్యోగులకు సైబర్ నేరాలు ఎలా జరుగుతున్నాయి వాటి పట్ల మనము ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ముఖ్యంగా మన యొక్క మొబైల్ హాక్ లిచ67చకి డయల్ చేసి తెలుసుకోవడం, ఏపీకె ఫైల్స్ తీసివేయడం, తెలియని వ్యక్తుల నుండి వచ్చే ఫోన్ కాల్స్ లిఫ్ట్ చేసి ఓటీపీ చెప్పడం మరియు ఓఎల్ఎక్స్ ,లాటరీ, క్రెడిట్ కార్డు వినియోగం గురించి చెప్పి ఎవరికైనా సైబర్ ఫోన్ వచ్చి మీరు మీకు తెలియకుండా వారికి ఓటీపీ చెప్పిన వెంటనే గంట లోపు 1930 నెంబర్ కి కాల్ చేస్తే లేదా 100 కి డయల్ చేసి విషయం తెలియజేయాలని డిపో ఉద్యోగులకు సైబర్ మోసాలబారిన పడకుండా అవగాహనా కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సంపేట ట్రైని ఎస్ఐ రోహిత్ ,డిపో అసిస్టెంట్ మేనేజర్ భవానీ,అసిస్టెంట్ ఇంజనీర్ ప్రభాకర్, ట్రాఫిక్ సూపర్ వైజర్ డిఎస్ నారాయణ, సెక్యూరిటీ హెడ్ వీరా రెడ్డి,ఆఫీస్ స్టాఫ్ మరియు డిపో ఉద్యోగులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీని అత్యధిక స్థానాల్లో గెలుపొందే దిశగా పని చేయాలి



**చిట్యాల, డిసెంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** భారతీయ జనతా పార్టీ చిట్యాల అధ్యక్షులు బుర్రవెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి బిజెపి జిల్లా ఎన్నికల అధికారి కడగంటి రమేష్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీకి గ్రామీణస్థాయి నుండి ఆదరణ పెరుగుతున్నదని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీని అత్యధిక స్థానాల్లో గెలుపొందే దిశగా పనిచేయాలని అదేవిధంగా బూత్ కమిటీలను సమర్థవంతంగా వేయాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా సభ్యత్వ నమోదు ప్రముక్ జాన్నె మొగిలి మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల రఘు బీజేవైఎం మండల అధ్యక్షుడు మైదం శ్రీకాంత్ కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు రాయిని శ్రీనివాస్ ఓబీసీ జిల్లా కార్యదర్శి ప్రవీణ్ శక్తికేంద్ర ఇన్చార్జి శ్రీనివాస్ చింతల రాజేందర్ బూత్ అధ్యక్షుడు శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసిన తహసిల్దార్

**పరకాల, డిసెంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** నడికుడా మండలంలోని నర్సక్కపల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని బుధవారం తహసిల్దార్ నాగరాజు ఆకస్మికంగా తనిఖీ చేశారు.అంగన్వాడి సెంటర్ లో వంట చేసే ప్రదేశాన్ని, స్టాక్ వివరాలు, రికార్డులు కేంద్రానికి వచ్చే చిన్నారుల, బాలింతల వివరాలను అడిగి తెలుసుకున్నారు. తహసిల్దార్ నాగరాజు మాట్లాడుతూ.. పిల్లల హాజరు శాతం పెంచాలని, వారికి నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ కే శ్రీదేవి, అంగన్వాడీ టీచర్లు పి సరిత, కోడెపాక సుప్రియ, బి రజిని, కుమారి, ఎం లక్ష్మీ, ఆయాలు రాద, వనజ, ముత్యాల, రమ, గర్భిణీ స్త్రీలు, పిల్లలు, తల్లులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్

**● లగచర్ల రైతులపై అక్రమ కేసులు ఎత్తివేయాలి**

**● డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసిన బిఆర్ఎస్**

**● బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాల్గురి తిరుపతి రావు**



**మొగుళ్లపల్లి, డిసెంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు, భూపాలపల్లి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి ఆదేశాల మేరకు. మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు వినతి పత్రం సమర్పించారు.అనంతరం మండల పార్టీ అధ్యక్షులు బలుగూరి తిరుపతిరావు మాట్లాడుతూ. రాష్ట్రంలో అరాచక, పాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. చెయ్యని తప్పుకు, కేవలం తమ భూమి తమకే ఉండాలని కోరుకున్నందుకు,తమ భూమిని ప్రభుత్వం గుంజుకుంటుంటే ప్రతిఘటించిన పాపానికి కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్ల గిరిజన, దళిత, బలహీన వర్గాల రైతులను జైల్లో పెట్టిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని దుయ్యబట్టారు. తమ భూములు ఇవ్వబోమంటే వారి పై అప్రజాస్వామికంగా కేసులు పెట్టి, వారిని థర్డ్ డిగ్రీ టార్చర్‌కు గురిచేశారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేసి రైతులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలోమాజీ జెడ్పిటిసి జోరుక సదయ్య, మాజీ సర్పంచులు బెల్లంకొండ మాధవి శ్యాంసుందర్ రెడ్డి, నైనకంటి ప్రభాకర్ రెడ్డి, దానబోయిన రాములు, నాయకులు చెక్క శ్రీధర్, ముడుపు రవీందర్, దేవునిరికుమార్, అన్నా రెడ్డి జగ్గారావు, మహమ్మద్ రహీం, రమేష్, తూముల నరేందర్, మహమ్మద్ యాకోబు, ఇంగ్లీ రాజు, కత్తి రాజు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బయ్యారం మండల వ్యాపితంగా వీధి కుక్కలకు వింత వ్యాధి

**● బయాందోళనలో మండల ప్రజలు**



**బయ్యారం,డిసెంబర్ 17(పిసిడబ్ల్యూ న్యూస్):** బయ్యారం మండలంలో వీధి కుక్కలకు వింత వ్యాధి సోకడం వల్ల ప్రజలు భయంతో వణికిపోతున్నారు. పాఠశాల విద్యార్థులు బడి పాట పట్టాలంటే ఏ కుక్క ఎటు నుండి కాటు వేస్తుందోన్నన పరిస్థితి నెలకొంది.ఈ మద్య కాలంలో ప్రతి వీధిలో చికెన్ వ్యర్థాలు ఎక్కడ పడితే అక్కడే విదిల్చడంతో వాటిని తింటున్న వీధి కుక్కలు ఎలర్జీతో బాధపడుతూ సంచరిస్తున్నాయి.వీటితో ఉండే పలు కుక్కలకు కూడా ఈ అంటు వ్యాధులు వ్యాపించి తీవ్రమైన ఎలర్జీ బారిన పడుతున్నాయి.దీనిపై మండలంలోని ఆయా గ్రామ పంచాయతీల అధికారులు కానీ పశు వైద్యులు కానీ దృష్టి సారించక పోవడంతో స్థానికులు తీవ్ర భయందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఎలర్జీ బారిన పడిన వీధి కుక్కలను గుర్తించి వాటికి సరైన వైద్యం అందించాలని పలువురు కోరుతున్నారు. వ్యాధుల సోకని వాటికి ముందస్తు టీకాలు ఇచ్చి కట్టడి చేయాలని, ఎలర్జీ బారి పడిన కుక్కలకు నివారణ చర్యలు తీసుకోవాలని పలువురు వేడుకుంటున్నారు.



# రుణమాఫీ కోసం రైతు దీక్షకు సిపిఐ సంఘీభావం



**కురవి, డిసెంబర్ 17(పిసిడబ్ల్యూ న్యూస్):** గత మూడు రోజులుగా తట్టుపల్లి గ్రామానికి చెందిన రైతు బేతమల్లు సహదేవు తను తీసుకున్న బ్యాంకు అప్పు 80000 మాఫీ కాకపోవడంతో దీక్ష నిర్వహిస్తున్న రైతుకు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి సంఘీభావం తెలియజేస్తూ ఈ సందర్భంగా మాట్లాడుతూ రుణమాఫీ కానీ రైతుల యొక్క సాంకేతిక సమస్యలను పరిష్కరించడానికి, ఏ కారణం చేత రుణమాఫీ కాలేదు స్పష్టంగా తెలియచెప్పే యంత్రాంగం లేకపోవడం తో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని గత ప్రభుత్వం లాగానే కొంతమంది రైతులకు రుణమాఫీ చేయకుండా ఎగనామ పెట్టాలని దురుద్దేశం స్పష్టంగా కనబడుతుందని విమర్శించారు బే షరతుగా ప్రతి రైతు 2 లక్షల రుణాన్ని మాఫీ చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న బుర్ర సమ్మయ్య తురక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కన్నె స్వామి సన్నిధానం నుండి కొండగట్టుకు పాదయాత్ర



**గంగాధర, డిసెంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని మధురానగర్ నుండి కన్య స్వామి సన్నిధానం నుంచి స్వామి ఆనందగిరి సుందర ధర్మ శాస్త్ర అయ్యప్ప దేవాలయం నుంచి కొండగట్టు పాదయాత్రకు వెళ్తున్నారు. అయ్యప్ప స్వాములు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేసిన సిడిపిఓ



**మొగుళ్లపల్లి, డిసెంబర్17(పీసీడబ్ల్యూ న్యూస్):** మండలంలోని పాత ఇసిపేట, అంకుషాపూర్ అంగన్వాడి కేంద్రాలను. సిడిపిఓ మల్లీశ్వరి, ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. అంగన్వాడీ కేంద్రాలలో రిజిస్టర్స్, ఫుడ్ స్టాక్, ప్రీస్కూల్ యాక్టివిటీస్ తోపాటు పోషణ వాటిక పరిశీలించిన సీడీపీఓ పిల్లలతో కలిసి భోజనం చేసి అంగన్వాడీ టీచర్స్ పిల్లలతో మమేకమై శ్రద్ధ తీసుకుంటున్న టీచర్స్ ఆయాల పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేస్తూ తగు సూచనలు చేశారు. సీడీపీఓ మాట్లాడుతూ. గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం పరిశుభ్రత, ఆకుకూరలు ఎక్కువగా తీసుకునేవిదంగా ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని అంగన్వాడీ టీచర్స్ కు ఆయాలకు సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్, ఆయాలు, గర్భిణీస్త్రీలు, బాలింతలు, పిల్లలతల్లులు, పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న నగదు విలువైన పత్రాలను బాధితునికి అప్పగించిన పోలీసులు

**పరకాల, డిసెంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** నర్సక్క పల్లి గ్రామానికి చెందిన రాజు అనే వ్యక్తి రిలీఫ్ హాస్పిటల్ కి వెళ్లి తిరిగి నర్సక్కపల్లి గ్రామానికి ఆటోలో బయలుదేరి రాగా. పరకాలలో బ్యాగు మర్చిపోయి ఆటో దిగినాడు. ఆ తర్వాత ఆటో వెళ్లిపోగా అతడు తన బ్యాగ్ ఆటోలో ఉన్నట్టు గుర్తించి. పరకాల పోలీసు వారిని సంప్రదించగా పరకాల పోలీసు వారు సీసీ కెమెరాలను ఉపయోగించి ఆటోను ట్రేస్ చేసి ఆ ఆటోలో ఉన్న బ్యాగును అందులో ఉన్న 30000 రూపాయల నగదు, విలువైన పత్రాలను బాధితునికి తిరిగి అప్పజెప్పడం జరిగింది. ఈ సందర్భంగా రాజు పరకాల పోలీసు వారికి కృతజ్ఞతలు తెలిపాడు.



# అక్రమంగా తరలించే రేషన్ బియ్యాన్ని అడ్డుకొని పట్టుకున్న స్థానికులు...





**పెద్దపల్లి జిల్లా, డిసెంబర్ 17 (పీసీడబ్ల్యూ న్యూస్):** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలోని నాంసానిపల్లి గ్రామంలో సోమవారం రాత్రి అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం లారీని గ్రామ యువకులు పట్టుకున్నారు. లారీలో 290 క్వింటాళ్ల బియ్యం ఉన్నట్లు అధికారులు గుర్తించారు. లారీని పట్టుకొని పౌర సంబంధాల శాఖ అధికారులకు సమాచారం అందించగా డీఎస్ఓ రాజేందర్ తోపాటు సివిల్ సప్లై డిటి రవీందర్ సంఘటన స్థలానికి చేరుకొని లారీని స్వాధీనం చేసుకొని పోత్కపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించారు.

# ఎన్‌హెచ్‌ఆర్‌సి మండల కమిటీ ఎన్నిక



**మొగుళ్లపల్లి, డిసెంబర్ 17 (పీసీడబ్ల్యూ న్యూస్):** జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర ఈసీ సభ్యులు కోటగిరి సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో మొగుళ్లపల్లి మండలంలో ఎన్ హెచ్ ఆర్ సి నూతన కమిటీ వేశారు. ఈ కార్యక్రమానికి జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగులభద్రయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోటగట్టయ్య, జిల్లా అధ్యక్షులు దుంద్ర కుమార్ పాల్గొన్నారు. రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ. పేద ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ బలమైన లీగల్ ప్రొసీజర్ తో,ప్రోటోకాల్ సిస్టంతో ఎన్ హెచ్ ఆర్ సి. పనిచేస్తుందని అన్నారు. రాష్ట్ర ఈసీ సభ్యులు కోటగిరి సతీష్ గౌడ్ మాట్లాడుతూ. రాజ్యాంగం ఇచ్చిన హక్కులను కాపాడుతూ ఈ సంస్థ పనిచేస్తుందని, జాతీయ మానవ హక్కుల కమిటీ ఏ పార్టీకి, ఏ సంఘాలకు అనుబంధం కాదని అన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షుడు మెరుగు సురేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి బోల్లెపల్లి రాజకుమార్ కు రాష్ట్ర అధ్యక్షులు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శీలపాక నరేష్ జిల్లా కమిటీ సభ్యులు బీనవేని సాంబయ్య సామాజిక ఉద్యమకారులు దొంతుల శ్రీనివాస్ కొయ్యల చిరంజీవి వంగ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఒక మహిళా మృతికి కారణమైన వ్యక్తి అరెస్ట్

**టేకుమట్ల, డిసెంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** టేకుమట్ల మండలంలోని ఆసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన స్రవంతి అనే అమ్మాయినీ గోరి కొత్తపల్లి గ్రామానికి చెందిన సాయికుమార్ తో వివాహం జరిగింది స్రవంతి సాయి కుమార్ జీవితము సాఫీగానే సాగుతూ ఉంది వారికి ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారు స్రవంతికి టేకుమట్లం ఉండడానికి చెందిన మచ్చ రాకేష్ అనే వ్యక్తితో పరిచయం ఏర్పడింది కాగా ఆ పరిచయాన్ని ఆసరాగా చేసుకుని స్రవంతిని బ్లాక్మెయిల్ చేసి ఇబ్బందులకు గురి చేసేవాడు ఈమధ్య స్రవంతి వాళ్ళ అత్తగారింటికి మచ్చ రాకేష్ అనే వ్యక్తి వెళ్లి స్రవంతిని నాతో రమ్మని స్రవంతికి అడ్డుగా వచ్చిన మామను కూడ కొట్టి పారిపోయాడు ఈ విషయం తెలుసుకున్న స్రవంతి భర్త సాయికుమార్ స్రవంతిని తన ఊరు ఆసిరెడ్డి పల్లెకు తీసుకువచ్చాడు అవమానభారంతో కృంగి కృషించిన స్రవంతి పురుగుల మందు తాగి ప్రాణాలు కోల్పోయింది ఇరు కుటుంబాల మధ్యలో చిచ్చుపెట్టి స్రవంతి మృతికి కారణమైన మచ్చ రాకేష్ ను టేకుమట్ల మండలంలో అరెస్టు చేసి కస్టడీలోకి తీసుకొని చూపిస్తున్న చిట్యాల మండల సీఐ మల్లేష్ గారు వారితో పాటు టేకుమట్ల మండల ఎస్సై ప్రసాద్ ఉన్నారు.




# పేదలు వేసుకున్న గుడిసెల స్థలాలకు పట్టాలు ఇవ్వాలి

- ప్రజా పాలన దరఖాస్తుతో ఎలాంటి సంబంధం లేకుండా పేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి
- నల్లు సుధాకర్ రెడ్డి సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు




**కురవి, డిసెంబర్ 16(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రభుత్వ స్థలాలలో పేదలు వేసుకున్న గుడిసెల స్థలాలకు ప్రభుత్వం వెంటనే పట్టాలు ఇవ్వాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. సిపిఐ కొరవి మండల సమితి ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం నుండి తాసిల్దార్ ఆఫీస్ వరకు ప్రదర్శన నిర్వహించి తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఈ సందర్భంగా నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం అనేక సంవత్సరాలుగా తెల్ల రేషన్ కార్డులు జారీ చేయకుండా తాత్పర్యం చేయడం వల్ల పేదలు అనేక రకాలుగా ఇబ్బందులు పడ్డారని ఇంటి స్థలాలు సెంటు భూమి కూడా ఇవ్వకుండా ఉండడం వలన లక్షలాదిమంది పేద ప్రజలు రాష్ట్ర వ్యాప్తంగా ఎర్రజెండా నీడలో గుడిసెలు వేసుకున్నారని వారందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం పట్టాలివ్వాలని, ప్రజా పాలన దరఖాస్తు తో సంబంధం లేకుండా పేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు, కాలయాపన చేయకుండా ఎన్నికల హామీలను అమలు పర్చాలని, సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత పాటించాలని కోరారు.తాసిల్దార్ ఉప్పల సునీల్ కి డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న, సహాయ కార్యదర్శి బుర్ర సమ్మయ్య, తురక రమేష్ దూది కట్ల సారయ్య సత్యనారాయణ యాకయ్య రుక్మిణి,సరస్వతి,నాగమణి రాధా, విజయ,రమణమ్మ వాణి, నాగమణి తదితరులు పాల్గొన్నారు

# ప్రొఫెసర్ షుకూర్‌కి ఘన సన్మానం



**కరీంనగర్, డిసెంబర్ 17 (పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్లోని సవారన్ స్ట్రీట్ లో గల ప్రొఫెసర్ షుకూర్ నివాసంలో ఆయనను కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్ మరియు ఇతర నగర ప్రముఖులు ఘనంగా సన్మానించడం జరిగింది. ప్రొఫెసర్ షుకూర్ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ఏర్పాటుకై జరిగిన సింహ గర్జన కార్యక్రమం హైదరాబాదులో జమాతే ఇస్లామి హింద్ నగు జరిగినటువంటి కార్యక్రమానికి అధ్యక్షత వహించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు విషయాన్ని సమైక్యవాదులకు తెలియజేసేలా చేసిన పోరాటాన్ని పురస్కరించుకొని నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జరిగిన గ్రూప్-2 పోటీ పరీక్షలలో జమాతే ఇస్లామి హింద్ నిర్వహించిన సభకు ఎవరు అధ్యక్షత వహించారు అని ఒక ప్రశ్నకు ప్రశ్నకు జవాబునిమిత్తం కరీంనగర్ పట్టణానికి చెందిన ప్రొఫెసర్ షుకూర్ పేరు రావదానికి సంతోషంగా భావించి నేడు కరీంనగర్ లోని వారి స్వగృహంలో వారికి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ పురుమల్ల శ్రీనివాస్ తో పాటు సిటీ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిటీ మైనారిటీ సెల్ అధ్యక్షులు అహమ్మద్ అలీ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు హ్యాపీ బద్దీన్, ప్రధాన కార్యదర్శి సిరాజ్ హుస్సేన్ స్థానిక కార్పొరేటర్ సరిల్ల ప్రసాద్ బొమ్మకల్ బొమ్మకల్ తాజా మాజీ ఎంపీటీసీ మహమ్మద్ పాషా మరియు మాజీ యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు అబ్దుల్ రెహమాన్ ఇమ్రాన్ ఆమెన్ వసీం షానవాస్ మరియు కాంగ్రెస్ నాయకులు. మొహమ్మద్ మాజిద్ అలీ అర్షద్ అలీ మహమూద్.

# రాష్ట్ర సమాచార శాఖ బడ్జెట్లో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ అమలు చేయాలి...

- మీడియా అక్రిడిటేషన్ కమిటీల్లో ఎస్సీ ఎస్టీ జర్నలిస్టులకు ప్రాతినిధ్యం కల్పించాలి
- జాతీయ, రాష్ట్ర ఎస్సీ, ఎస్టి కమిషన్‌లో ఫిర్యాదు..



**హైదరాబాద్, డిసెంబర్ 17 (పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ జారీ చేసే ప్రకటనలలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ కింద బడ్జెట్ను కేటాయించి, ఎస్సీ ఎస్టీ పత్రికల ను ప్రోత్సహించాలని కోరుతూ మంగళవారం తెలంగాణ అంబేద్కర్ మీడియా ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జాతీయ ఎస్సీ కమిషన్ డైరెక్టర్ సునీల్ కుమార్ ను కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది.అలాగే రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ లో కూడా డిప్యూటీ డైరెక్టర్ చరణ్ దాసుకు ఫిర్యాదు అందజేయడం జరిగింది. ఈ ఫిర్యాదులో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని మీడియా కమిటీల్లో, అలాగే అక్రిడిటేషన్ కమిటీలో ఎస్సీ ఎస్టీ జర్నలిస్టులకు ప్రాతనిధ్యం కల్పించాలని కోరడం జరిగింది. భారత రాజ్యాంగం ప్రకారం ఆర్టికల్ 46 లో సూచించినట్లు " ప్రభుత్వం బలహీన వర్గాలు, ఎస్సీ ఎస్టీల విద్యకు సంబంధించి, ఆర్థిక ప్రయోజనాలకు సంబంధించి విశేష శ్రద్ధతో పనిచేయాలని, అన్ని రకాల దోపిడీల నుండి ఆయా వర్గాలను రక్షించాలని" సూచిస్తుంది. ఈ నిబంధన ప్రకారం బడ్జెట్ కేటాయించాలని కోరడం జరిగింది. అలాగే రాజ్యాంగంలోని 16వ భాగం ఆర్టికల్ 335 ప్రకారం " యూనియన్ లేదా రాష్ట్ర సర్వీసులు, మరియు పోస్టులను నియామకం చేయుటలో ఎస్సీ ఎస్టీ తెగల వారి దరఖాస్తులను పరిగణంలోకి తీసుకోవాలని" సూచిస్తుంది. ఈ మేరకు తెలంగాణ మీడియా అకాడమీ ని కూడా విచారణ చేయాలని కోరడం జరిగింది. అలాగే త్వరలో జాతీయ ఎస్టీ కమిషన్ ను కూడా కలిసి వినతిపత్రం అందజేస్తామని తెలిపారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయ్ కుమార్, సీనియర్ జర్నలిస్ట్ మూడవత్ రాములు, జర్నలిస్టులు శాంతయ్య, ధర్మానాయక్, జర్నలిస్టులు సాయిరాజ్, జగదీశ్వర్ తోపాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# బాలికల గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**చిట్యాల, డిసెంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మిక తనిఖీ చేశారు.పాఠశాలలో అందిస్తున్న వసతులు, విద్యార్థుల ఆహార మెనూ, వంట గది, స్టోర్ రూం,డైనింగ్ హాల్ లను, విద్యార్థుల కోసం తయారు చేసిన మధ్యాహ్న భోజనం ను పరిశీలించి, కామన్ డైట్ మెనూని పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు.విద్యార్థుల నుంచి భోజన నాణ్యతపై ఫీడ్‌బ్యాక్ తీసుకుని, వారికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా మెనూ పక్కాగా అమలు చేయాలని స్పష్టం చేశారు. ఇటీవల ప్రభుత్వం డైట్ చార్జీ లు పెంచిన నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఒకటే కామన్ డైట్ అమలు చేస్తున్నదని, రోజు వారి అందించే డైట్ వివరాలు ఫ్లెక్సీ ని పరిశీలించారు. విద్యార్థుల ఆరోగ్యం మరియు చదువు అత్యంత ప్రాధాన్యమైనవని తెలిపారు. పాఠశాల వసతులు, భోజనం నాణ్యత విషయంలో ఎలాంటి వ్యత్యాసం రావొద్దని ఆదేశించారు. ఆకస్మిక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఏదేని లోపం వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు వ్యక్తి గత పరిశుభ్రత పాటించేలా అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు.ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ప్రిన్సిపాల్ భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజల భవిష్యత్తు కోసం 119 ఎమ్మెల్యేలు అసెంబ్లీకి హాజరు కావాలి

- గత ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన దళిత బంధు పథకంపై అసెంబ్లీలో చర్చ సాగాలి
- సమాచార హక్కు సాధన సమితి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కన్వీనర్ గగన్



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,డిసెంబర్ 17,(పిసిడబ్ల్యూ న్యూస్):**తెలంగాణ లో అసెంబ్లీ సమావేశాలు జరుగుచున్నాయి తెలంగాణ ప్రజల భవిష్యత్తు బాగుపడే సమావేశాలు, గత ప్రభుత్వాం రాష్ట్ర ప్రజలకు ఏం చేశాయి, ప్రస్తుత ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఏం చేస్తున్నాయి, అనే విషయాల పై చర్చ జరిగే సమావేశ వేదిక, తెలంగాణ ప్రజలు కోరుకున్న అసెంబ్లీ సమావేశాలు, తెలంగాణ రాష్ట్ర ముఖచిత్ర రూపురేఖలు మారే విధంగా యావత్ తెలంగాణ ప్రజానీకానికి తెలియజేసే వేదిక ఇలాంటి అసెంబ్లీలో తెలంగాణ రాష్ట్ర 119 ఎమ్మెల్యేలు హాజరై ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలుపై, నియోజకవర్గ అభివృద్ధి నిధులపై అలాగే రాష్ట్ర అభివృద్ధికై చర్చలో భాగస్వామ్యమై ప్రభుత్వం నుండి ప్రజలకు కావాల్సిన అభివృద్ధి నిధులు సమకూర్చుకునే విధంగా మన నియోజకవర్గ ప్రజాప్రతినిధులు ఉండాలి, అలాగే గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ప్రస్తుత ప్రజా ప్రభుత్వంలో ఎంత మేరకు ప్రజలకు అందుచున్నాయి, మరిన్ని పథకాలు అమలు కావలసి ఉన్నయో వీటన్నిటిపై ప్రతిపక్ష నాయకుడు హాజరై ప్రజలకు ప్రభుత్వం నుండి కావలసిన వాటిపై స్పందించాల్సి ఉన్నది. గత ప్రభుత్వం నాడు దళితుల కోసం ప్రవేశపెట్టిన దళిత బంధు పథక అమలు పై చర్చ సాగాలి. దళిత బంధు పథకం రాష్ట్రంలో ఎంతమంది దళిత కుటుంబాలకు ఇచ్చారు, ప్రస్తుతం ఎన్ని యూనిట్లు పథకం అమలవుతున్నాయి ఎంత మేరకు దళిత కుటుంబ జీవితాలలో వెలుగు నింపారు తెలియాల్సి ఉన్నది. అప్పట్లో అధికారం కోసం నాడు దళిత ముఖ్యమంత్రి అని నీటి మీద రాత చేశారు, దళిత కుటుంబానికి మూడెకరాల భూమి అని మాయ మంత్రం వేశారు. అందుకే ఈ విషయం పై అసెంబ్లీలో చర్చ జరగాలి, ఇందుకు ప్రస్తుత ప్రజా ప్రభుత్వం స్పందిస్తు ముందడుగు వేయాలని సమాచార హక్కు సాధన సమితి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కన్వీనర్ తాడూరి గగన్ కుమార్ కోరారు.

# దళితుల్లో చైతన్యం తీసుకురావడంలో యువత ముందుండాలి

- ఏవైఎస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య

**మొగుళ్లపల్లి, డిసెంబర్ 17(పీసీడబ్ల్యూ న్యూస్):** మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మొగుళ్లపల్లి మండల అధ్యక్షులు మంగళపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అంబేద్కర్ యువజన సంఘము రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. భవిష్యత్ లో అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని రద్దు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయని, కుల మతాలు,రాజకీయాలకు అతీతంగా అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉన్నదని, దేశ, రాష్ట్ర వ్యాప్తంగా దళితులు, దళిత మహిళలపై జరుగుతున్న సంఘటనలు అరికట్టడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారులు విఫలమవుతున్నారని , దళితులను చైతన్య వంతులను చేస్తు వాటిని ఎదుర్కోవడానికి నేటి యువత ముందుకు రావాలని అందుకే గ్రామ స్థాయి నుంచి అంబేద్కర్ యువజన సంఘాలను బలోపేతం చేయాలని గ్రామాల్లో దళితులను చైతన్య వంతులను చేస్తు భారత రాజ్యాంగ రచయిత ప్రపంచ మేధావి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను సిద్ధాంతాలను కొనసాగించాలని, గ్రామాల్లో అంబేద్కర్ యువజన సంఘాలను బలోపేతం చేయాలని తెలిపారు. దళితులను కులం పేరున దూషించిన దాడులు దౌర్జన్యాలు చేసిన నిందితులపై ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని సంబంధించిన అధికారులను కోరారు. అనంతరం మొగుళ్లపల్లి మండల అంబేద్కర్ యువజన సంఘం ఉపాధ్యక్షుడిగా బొచ్చు నరసయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వచ్చు నరసయ్య మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన అంబేద్కర్ యువజన యువజన సంఘం మండల అధ్యక్షుడు మంగళపల్లి శ్రీనివాస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రత్యేకంగా కృషి చేస్తూ దళితుల్లో చైతన్యం తీసుకువచ్చే దిశగా అంబేద్కర్ యువజన సంఘాన్ని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని బొచ్చు నరసయ్య అన్నారు.ఈ సమావేశంలో అంబేద్కర్ యువజన సంఘం మండల నాయకులు శనగరపు భద్రయ్య (బాబ్జి) యూత్ నాయకులు, పాల్గొన్నారు.





# దేశానికి అన్నం పెట్టే రైతులకు సంకెళ్ల..?: దావా వసంత సురేష్





**జగిత్యాల టౌన్, డిసెంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో రైతన్నలపై జరుగుతున్న అరాచకాలను, అణిచివేతల నుంచి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అరాచకాల నుంచి లగచర్ల రైతన్నలను కాపాడాలని జగిత్యాల తాసిల్ చౌరస్తాలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి జిల్లా బీఆర్ఎస్ నాయకులతో కలిసి వినతి పత్రం అందజేసిన జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ ఈసందర్భంగావారుమాట్లాడుతూభారత రాజ్యాంగంపై ప్రమాణం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అడుగడుగునా రాజ్యాంగాన్ని కాలరాస్తోంది. అన్నిటికంటే ముఖ్యంగా దళిత గిరిజనులు ఈ రాజ్యాంగ వ్యతిరేక చర్యల వల్ల తీవ్రంగా అణిచివేతకు గురవుతున్నారు. పేద దళిత గిరిజన రైతులు తరతరాలుగాసాగుచేసుకుంటున్న భూములను బలవంతంగా లాక్కొని వారిని రోడ్డున పడేసే కుట్ర చేస్తోంది. ఈ కాంగ్రెస్ సర్కార్ రాజ్యాంగ వ్యతిరేకంగా అడుగడుగు నావ్య వహరిస్తున్నఈప్రభుత్వానికి బుద్ధి రావాలని, మీరు బుద్ధి చెప్పాలని కోరుకుంటూన్నాం. స్వయంగా ముఖ్యమంత్రి నియోజకవర్గం కొడంగల్ లోని లగచర్లలో పేద రైతన్నల భూములను బలవంతంగా లాక్కునేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తున్నది. ఓసారి ఫార్మా విలేజ్ అని, మరోసారి ఇండస్ట్రియల్ కారిడార్ అని, మాయమాటలు చెప్తూఏదోలాగారైతన్నలభూములను లాక్కొని ఆదానికి. తన అల్లుడికి అప్పజెప్పాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నారు.తమ భూములను ఇవ్వమని తమ జీవనాధారాన్ని లాక్కోవద్దని ప్రభుత్వానికి పది నెలలుగావిజ్ఞప్తిచేసినపట్టించుకోకుండానిరంకుశంగా, పాషవికంగా పేద రైతన్నల పైన మీ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ఆరాచకాలను మీ దృష్టికి తీసుకువస్తున్నాము. కొడంగల్ నియోజకవర్గం తన జాగీరుగా భావిస్తూ తన సోదరులతో పేద బడుగు బలహీన దళిత గిరిజన రైతుల పైన చేస్తున్న అరాచకాలను, అణిచివేతను, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుల ఆదేశాల మేరకు పోలీసులు చేసిన థర్డ్ డిగ్రీ టార్చర్ నుమీదృష్టికితెస్తున్నాము. అక్రమ కేసులు పెట్టి అన్యాయంగా రైతన్నలను జైలులో పెట్టి, రైతన్న చేతులకు బేడీలు వేసినరాజ్యాంగ వ్యతిరేక చర్యలను, పోలీసుల అణిచివేతను వేధింపుల నుండి వారిని కాపాడాలని మీకు విజ్ఞప్తి చేస్తున్నాము.లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, అమానవీయ, అణిచివేతవిధానాలకునిరసనగారైతన్నలపై నమోదు చేసినఅక్రమకేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని,రైతన్నలకుటుంబాలను వేధించడం హింసించడం ఆపివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి సద్బుద్ధిని ప్రసాదించాలని, ప్రభుత్వానికి జ్ఞానోదయం కలిగించాలని రాజ్యాంగ నిర్మాత అయిన మీకు విజ్ఞప్తిచేస్తున్నాం.ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గట్టు సతీష్ మజీ జెడ్పీ వైస్ చైర్మన్ హరి చరణ్ రావు మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ శీలం ప్రియాంక ప్రవీణ్ అర్బన్ రూరల్ మండలా అధ్యక్షులుతుమ్మగంగాధర్,ఆనందరావు పట్టణ ప్రధాన కార్యదర్శి ఆనందరావు పట్టణ ఉపాధ్యక్షులు వోల్లం మల్లేష్ బిఆర్ఎస్ కౌన్సిలర్లు దేవేందర్ నాయక్ అవరి శివకేశరీ బాబు నాయకులు ఎల్లాల దామోదర్ రావు చిట్ల రమణ , వెంకటేశ్వరావు గంగా రెడ్డి హరీష్ సనీత్ రావు ప్రణయ్ నగేష్ ప్రతాప్ గంగ రెడ్డి భగవన్ సాయి చింతల గంగాధర్ రిజ్వాన్ నక్క గంగాధర్ బి ఆర్ ఎస్ నాయకులుతదితరులుపాల్గొన్నారు.

# పెన్షనర్లను ప్రతి ఒక్కరూ గౌరవించాలి: జిల్లా ట్రెజరీ అధికారి సీ.హెచ్. సోఫియా

**జగిత్యాల, డిసెంబర్17(పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల పట్టణం లో ని టీ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ పెన్షనర్ల దినోత్సవ వేడుకలు.86 మంది విశిష్ట పెన్షనర్లకు పురస్కారాలుజిల్లా కేంద్రంలోతెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సీనియర్ సిటీజేన్స్ కౌన్సెలింగ్ కేంద్రంలో జరిగిన జాతీయ పెన్షనర్ల దినోత్సవం లో ముఖ్యఅతిథిగా సోఫియాపాల్గొన్నారు.ఈసందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి పెన్షనర్ల పితామహుడు నకారా చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.86 మంది విశిష్ట పెన్షనర్లను పురస్కారాలతో ఘనంగా సన్మానించారు. పెన్షనర్లకు పొదుపుపథకాలపైఐ.సి.ఐ.సి.ఎస్.బ్యాంకు మేనేజర్ రాజ్ కుమార్ ,సఖీ సేవలపై అడ్మిన్ లావణ్య లు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా ట్రెజరీ అధికారి సోఫియా మాట్లాడుతూకనీససదుపాయాలు లేని మారు మూల ప్రాంతాల్లో ఉద్యోగులు,పెన్షనర్లు ప్రజలకు సేవలందిస్తూ ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతం చేశారన్నారు. ప్రస్తుతం పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి,గతంలో ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి హరి ఆశోక్ కుమార్ చేస్తున్న వివిధ సామాజిక సేవలను ,సంఘ సభ్యులను అభినందించారు., జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి తమ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో రాజీ లేని పోరాడిన చేస్తున్నామన్నారు., ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సత్వరం స్పందించి పెన్షనర్లకు ప్రతి నెల మొదటి తేదీనే పెన్షన్లు అందించడం హర్షణీయమన్నారు.అలాగే పెండింగ్ డి.ఏ.లు విడుదల చేయాలని,పీ.ఆర్.సి.ఫిట్మెంట్ 52 శాతం ఇవ్వాలని,అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో నగదు రహిత వైద్య సేవలు అందించాలని,రిటైర్మెంట్ ప్రయోజనాలు సత్వరం చెల్లించాలని, తదితర ప్రధాన డిమాండ్ల తో పాటు,కేంద్ర ప్రభుత్వం పెన్షనర్లకు ఆదాయపు పన్ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎ.టి.ఓ.మధు కుమార్, ఎస్.టి.ఓ.గణేష్,అసిస్టెంట్ రవి,జిల్లా పెన్షనర్స్ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,సహాయ అధ్యక్షుడు పి.హన్మంత రెడ్డి,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షులు వి.ప్రకాష్ రావు,, ఎం.డి.యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి పి.ఆశోక్ రావు, సంయుక్త కార్యదర్శి దిండిగాల



విఠల్,జగిత్యాల యూనిట్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్, ధర్మపురి యూనిట్ అధ్యక్షుడు కండ్లే గంగాధర్,కార్యదర్శి దుబ్బేశం,మెట్ పల్లి అధ్యక్షుడు వి.ప్రభాకర్ రావు,రాయికల్ అధ్యక్షుడు వై.వేణు గోపాల్ రావు,మల్యాల అధ్యక్షుడు యాకూబ్, కార్యదర్శి వీరారెడ్డి, తొగిటిగంగాదర్, కె.సుధాకర్,, కరుణ,విజయలక్ష్మి,జిల్లాలోని వివిధ మండలాలప్రతినిధులుపాల్గొన్నారు.

# టేకుమట్లలో రెండవ అంగన్వాడీ కేంద్రానికి సొంత భవనం నిర్మించాలి

**• టేకుమట్ల ఎమ్మార్వోకి మాదిగ దండోరా నాయకుల వినతి**



**టేకుమట్ల, డిసెంబరు 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** టేకుమట్ల మండల కేంద్రంలో ఉన్న ఎమ్మార్వో ని కలిసి డిసెంబర్ 12 వ తారీకు రోజు అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసిన విషయాన్ని టేకుమట్ల మండల కేంద్రంలో ఉన్న ఎమ్మార్వో కి తెలియజేశారు టేకుమట్ల రెండవ అంగన్వాడి కేంద్రంలో ఉన్న పలు సమస్యలను ఈరోజు ఎమ్మార్వో దృష్టికి తీసుకుపోయిన మ్సఎంఎస్ ఎఫ్ మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ భూపాల్ పల్లి జిల్లా సీనియర్ నాయకులు అంబాల అనిల్ కుమార్ మాదిగ ఎంఎస్ఎఫ్ టేకుమట్ల మండల అధ్యక్షులు మచ్చ శ్రీకాంత్ మాదిగ ఎం ఎస్ పి జిల్లా నాయకులు రామ్ చందర్ మాదిగ ఎమ్మార్వో కి ఆ రెండవ అంగన్వాడీ కేంద్రంలో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని శిథిలా వ్యవస్థలో ఉన్న రేకుల షెడ్డులో నుంచి అన్ని వసతులు అనుకూలంగా ఉన్న బిల్డింగులోకి మార్చాలని అంగన్వాడి కేంద్రానికి సొంత భవనం నిర్మించాలని అంగన్వాడి కేంద్రంలో ఉన్న చిన్నపిల్లలకు సరైన పౌష్టిక ఆహారాన్ని అందజేయాలని చిన్నపిల్లలకు ఆట వస్తువులను ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేశారు విషయం తెలుసుకున్న ఎమ్మార్వో స్పందించి వెంటనే సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఎన్హెచ్ఆర్సి పాటుపడాలి

**• మాతృ శ్రీ ఫౌండేషన్ చైర్మన్ దొంతుల శ్రీనివాస్**



**టేకుమట్ల, డిసెంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** టేకుమట్ల మండల కేంద్రంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో మాతృశ్రీ ఫౌండేషన్ చైర్మన్ దొంతుల శ్రీనివాస్ మాట్లాడుతూ అణగారిన వర్గాల, పీడిత వర్గాల అభ్యున్నతి వారి సమస్యలు పరిష్కరించుటలో నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ అధ్వర్యంలో ముందుండి నడవాలని కొత్తగా ఎన్నికైన మండల కమిటీ సమావేశంలో తన యొక్క ఆశాభావం తెలియజేశారు. కొత్తగా ఎన్నికైన మండల కమిటీకి ఈ సందర్భంగా అభినందనలు తెలియజేసి వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు మొగుళ్ళ భద్రయ్య, ఎన్ హెచ్ ఆర్ సి ఇచ్చిన ఎన్ హెచ్ ఆర్ సి మెంబర్ కోటగిరి సతీష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజయ్య, జిల్లా కమిటీ, మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# గంగాధరలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే మేడిపల్లి వినతి



**గంగాధర, డిసెంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం లో విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నట్టు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. గంగాధర మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేసి వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రారంభించేలా చూడాలని కోరుతూ సీఎం రేవంత్ రెడ్డికి వినతి పత్రం సమర్పించినట్టు ఆయన తెలిపారు. ఇంటర్మీడియట్ తర్వాత డిగ్రీ కళాశాలను చదువుకోవడానికి గంగాధర తో పాటు చుట్టూ ప్రక్కల మండలాల విద్యార్థులు కరీంనగర్, జగిత్యాల పట్టణాలకు వెళ్లవలసి వస్తోందని, పేద మధ్యతరగతి విద్యార్థులు ఖర్చులు భరించలేక చదువును మధ్యలోనే నిలిపివేస్తున్న విషయాన్ని గతంలో తాము గుర్తించినట్టు ఎమ్మెల్యే తెలిపారు. గంగాధర లో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తే గంగాధర తో పాటు, చుట్టూప్రక్కల మండలాల విద్యార్థులకు డిగ్రీ విద్యను అభ్యసించడానికి సులువవుతుందని మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేసినట్టు తెలిపారు.ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత నియోజకవర్గంలో విద్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టిని సారించినట్టు తెలిపారు.ఈ మేరకు మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసి తరగతులు ప్రారంభించాలని సీఎం రేవంత్ రెడ్డి ని కోరగా ఆయన సానుకూలంగా స్పందించినట్టు తెలిపారు.మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల ఏర్పాటుకు స్పందించిన సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే సత్యం కృతజ్ఞతలు తెలిపారు.చొప్పదండి నియోజకవర్గానికి కేంద్రంగా ఉన్న గంగాధర.

# 200 సంవత్సరాల క్యాలెండర్‌ను ఆవిష్కరించిన జిల్లా విద్యాధికారి రాము



**జగిత్యాల, టౌన్ డిసెంబర్17(పిసిడబ్ల్యూన్యూస్):** జగిత్యాల జిల్లా లో ని అందె నారాయణ స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ జెడ్ పి హెచ్ ఎస్ రామన్నపేట మండల మల్యాల తయారు చేసిన 200 సంవత్సరాల క్యాలెండర్ ను జిల్లా విద్యాధికారికే.రాముఆవిష్కరించారు ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ ఈ క్యాలెండర్ 1900 సంవత్సరం మార్చి నుండి 2099 సంవత్సరం ఫిబ్రవరి వరకు 200 సంవత్సరాలు క్యాలెండర్ గా ఉపయోగపడుతుంది ఈ క్యాలెండర్ ద్వారా ఆలోచన శక్తి లాజికల్ థింకింగ్ ను అభివృద్ధి చేయవచ్చని క్యాలెండర్ ద్వారా గత సంవత్సరాలు ఒకే మాదిరిగా వచ్చిన సంవత్సరాలు మరియు నెలలు భవిష్యత్తు లో వచ్చే సంవత్సరాలు నెలలు తెలుసుకునే అవకాశం ఉంది కంప్యూటర్ కంటే వేగంగా దీని ద్వారా కాల్కులేషన్స్ తెలుసుకునే అవకాశంఉంటుందిజ్యోతిష్కులకు కూడా ఉపయోగపడుతుంది దీని ద్వారా గణితంలో అవగాహనశక్తిపెంపొందించవచ్చని వారన్నారు ఈ క్యాలెండర్ తయారుచేసిన నారాయణను జిల్లా విద్యాధికారి రాము అభినందించారు.ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు యల్ల అమర్నాథ్ రెడ్డిపాల్గొన్నారు.

## యాదవ సంఘం భవనానికి భూమి పూజ చేసి హైమాస్ లైట్లు ప్రారంభించిన సుడా చైర్మన్...





**కరీంనగర్, డిసెంబర్ 17 (పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ రూరల్ మండలం బొమ్మకల్ గ్రామంలో యాదవ సంఘం భవనానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పురుమళ్ల శ్రీనివాస్ తో కలిసి భూమి పూజ చేశారు అనంతరం రజ్వీచమన్ లోని కూడళ్ల వద్ద ఏర్పాటు చేసిన హైమాస్ లైట్లను ప్రారంభించారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ నగరంతో పాటు మున్సిపాలిటీలు మరియు గ్రామాలలో అవసరమైన దగ్గర కమ్యూనిటీ భవనాలు రోడ్లు,మురికి కాలువలు నిర్మించడానికి ప్రణాళికలు సిద్ధం చేశామని చెప్పారు.

## షెడ్యూల్డు కులముల ఉప వర్గీకరణపై బహిరంగ విచారణ


Deputy Director
Karimnagar

**కరీంనగర్ టౌన్, డిసెంబర్ 17(పిసిడబ్ల్యూ న్యూస్):** ఎస్.సి. వర్గీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏక సభ్య కమిషన్ 18వ తేదీ(బుధవారం) రోజున ఉదయం 11.00 గం.ల నుండి మద్యాహ్నం 2.00 గం.ల వరకు గౌరవ కమిషన్ చైర్మెన్ జస్టిస్ డా. శమీం అక్తర్ షెడ్యూల్డు కులాల ప్రతినిధుల నుండి షెడ్యూల్డు కులముల ఉప వర్గీకరణపై వినతులు స్వీకరిస్తారు. జిల్లా కలెక్టర్ కార్యాలయము, కరీంనగర్ నందు షెడ్యూల్డు కులముల ఉప వర్గీకరణపై బహిరంగ విచారణ నిర్వహిస్తున్నట్లు శ్రీ యం. నాగైలేశ్వర్, ఉపసందాలకులు షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ, కరీంనగర్ తెలియజేసినారు.

## పరకాల పోలీస్ స్టేషన్‌లో రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్



**పరకాల, డిసెంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల పట్టణంలో పరకాల ఏసిపి గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సతీష్ బాబు ఎసిపి పరకాల, నడికుడ మండలాల్లో గల రౌడీషీటర్లకు పోలీస్ స్టేషన్ కి వారిని పిలిచి వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. ఈ సమావేశంలో ఎసిపి మాట్లాడుతూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడవద్దని, ఎలాంటి నేరాలకు పాల్పడదని సత్ప్రవర్తనతోనే కలిగి ఉండాలని సూచించడం జరిగింది. ఎవరైనా అసాంఘిక చర్యలకు పాల్పడినట్లు తెలిస్తే వారిపై చట్టరీత్య చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ క్రాంతి కుమార్ తో పాటు ఎస్ఐలు రమేష్, శివకృష్ణ పాల్గొన్నారు.

## మా...శీనన్నకు అభినందనలు..

**- టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్**



**కురవి, డిసెంబర్ 17(పి.సి దబ్ల్యూ న్యూస్):** మండల కేంద్రంలోని శ్రీభద్రకాళీసమేత వీరభద్రస్వామి వారి ఆలయదర్మకర్తగా ప్రమాణస్వీకారం చేసిన, కురవి గ్రామపంచాయతీ మాజీ వార్డుసభ్యుడు బాలగాని శ్రీనివాస్ గౌడ్ కు శుభాకాంక్షలు తెలిపిన టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్.

# లగచర్ల రైతులపై కేసులు పెట్టి రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలపై అంబేద్కర్‌కు బిఆర్ఎస్ నేతల వినతి

**కరీంనగర్ టౌన్, డిసెంబర్ 17(పిసిడబ్ల్యూ న్యూస్):** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు లగచర్ల రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వం తీరును నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనబాట పట్టారు. కరీంనగర్ నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చల్ల.హరిశంకర్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమానికి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జివి రామక్రిష్ణ రావు ముఖ్యఅతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం లగుచర్ల రైతులపై కేసులు ఎత్తివేసి వెంటనే విడుదల చేయాలంటూ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. భారత రాజ్యాంగంపై ప్రమాణం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అడుగడుగునా రాజ్యాంగాన్ని కాలరాస్తోందన్నారు. జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు జివి.రామకృష్ణ రావు మాట్లాడుతూ దళిత గిరిజనులు రాజ్యాంగ వ్యతిరేక చర్యల వల్ల తీవ్రంగా అణిచివేతకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేద దళిత గిరిజన రైతులు తరతరాలుగా సాగు చేసుకుంటున్న భూములను బలవంతంగా లాక్కొని వారిని రోడ్డున పడేసే కుట్ర చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. ముఖ్యమంత్రి నియోజకవర్గం కొడంగల్ లోని అగచర్లలో పేద రైతన్నల భూములను బలవంతంగా లాక్కునేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని ఆరోపించారు. ఓసారి ఫార్మా విలేజ్ అని, మరోసారి ఇండస్ట్రియల్ కారిడార్ అని,



మాయమాటలతో రైతన్నల భూములను లాక్కొని అదానికి, తన అల్లుడికి అప్పచెప్పేందుకు కుట్రలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ భూములను ఇవ్వమని తమ జీవనాధారాన్ని లాక్కోవద్దని ప్రభుత్వానికి పది నెలలుగా విజ్ఞప్తి చేసినపట్టించుకోకుండా... నిరంకుశంగా, పాసవికంగా పేద రైతన్నలపైన కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను మీ దృష్టికి తీసుకువస్తున్నాము. కొడంగల్ నియోజకవర్గం తన జాగీరుగా భావిస్తూ. తన సోదరులతో పేద బడుగు బలహీన దళిత గిరిజన రైతుల పైన చేస్తున్న అరాచకాలను, అణచివేతను, ముఖ్యమంత్రి రేమంత్ రెడ్డి సోదరుల ఆదేశాల మేరకు పోలీసులు చేసిన థర్డ్ డిగ్రీ టార్చర్ ను మీ దృష్టికి తీసుకు వస్తున్నాం అక్రమ కేసులు పెట్టి అన్యాయంగా రైతన్నలను జైలులో పెట్టి, రైతన్న చేతులకు బేడీలు వేసిన రాజ్యాంగ వ్యతిరేక చర్యలను, పోలీసుల అణిచివేతను వేధింపుల నుండి వారిని కాపాడాలని మీకు నిర్ణప్తి చేస్తున్నామనీ, అగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, అమానవీయ. అణిచివేత విధానాలకు నిరసనగా... రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని, రైతన్నల కుటుంబాలను వేధించడం హింసించడం ఆపివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి సద్బుద్ధిని ప్రసాదించాలని, ప్రభుత్వానికి జ్ఞానోదయం కలిగించాలని రాజ్యాంగ నిర్మాత అయిన మీకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్, బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు బండారి వేణు, కంసాల శ్రీనివాస్, గందె మాధవి, మహేష్, జంగిలి సాగర్, దిండిగాల మహేష్ కరీంనగర్ రూరల్ మండల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల శ్యాంసుందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, నగర బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు దీకొండ కుల్దీప్ వర్మ, నగర బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు షౌకత్, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ యూత్ కార్యదర్శి గంగాధర చందు, బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు బిఆర్ఎస్ పార్టీ డివిజన్ ఇన్చార్జులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మూడు మండలాల్లో జోరుగా సాగుతున్న ఇసుక దందా...

**● మైనింగ్ ఏడిని. సస్పెండ్ చేయాలి ● పట్టించుకోని రెవిన్యూ మైనింగ్ అధికారులు ● చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకుంటున్న స్థానిక లీడర్లు ● సిపిఐ ఎం ఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్**

**టేకుమట్ల, డిసెంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఒడేడుశ్రీవారు కలికోట గ్రామంలో జరుగుతున్నటువంటి ఇసుక దందాను నేరుగా సందర్శించడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూటేకుమట్ల మొగుళ్లపల్లి చిట్యాల మండలాల్లో పలు గ్రామాల్లో విచ్చలవిడిగా ఇసుక దందా నడుస్తా ఉంది చిట్యాల మండలంలోని కాల్వపల్లి టేకుమట్ల మండలంలోని కలికోట గ్రామం ఏం పేడు. వెంకటరావుపల్లి బోర్నపల్లి చలి వాగు పరివాహ ప్రాంతాల గ్రామాల్లో మరియు మొగుళ్లపల్లి మండలంలోని పోతుగల్లు చలి



వాగు పరివాహప్రాంతాల్లో అక్రమంగా ఇసుక ఇసుకను తరలిస్తున్నారు పరకాల శాయంపేట హనుమకొండ ప్రాంతాలకు తరలిస్తున్నారు రేగొండ మండలం లో ఉన్నటువంటి కొంతమంది వ్యక్తులు వాళ్ల డాక్టర్స్ కూడా ఇక్కడ నుండి ఇసుక తరలిస్తున్నారు ఏ అధికారి పట్టించుకోవడం లేదు కలికోట చలివాగు ఒడ్డుకు ఇసుకను అంత ఒక్క దగ్గర డంపు చేసి లారీలలో తరలిస్తున్నారు స్థానిక ప్రాంతాల కాకుండా ఇతర ప్రాంతాలకు తరలిస్తూ కోట్లాది రూపాయల సంపాదించుకుంటున్నారు మైనింగ్ ఏడి పర్మిషన్ రెవిన్యూ అధికారులు పర్మిషన్ పంచాయతీ కార్యదర్శి పర్మిషన్ తీసుకొని తరలిస్తున్నారు ఇంత అక్రమ దందాలకు పర్మిషన్ ఇస్తున్న మైనింగ్ ఏడిని సస్పెండ్ చేయాలని రెవిన్యూ అధికారుల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తా ఉన్నాము ఏ.మాత్రం చూసి చూడనట్టుగా ఉన్నారు మైనింగ్ అధికారులు%స్త్ర% పట్టించుకోవడం లేదు వీళ్ళ దందా మూడు పువ్వులు ఆరు కాయలు కాస్త ఉంది గత ప్రభుత్వంలో ఇలాగే కొనసాగింది ఈ ప్రభుత్వంలో మార్పు వస్తదని ఆశపడ్డ ప్రజలకు నిరాశ మిగులుతుంది వీళ్ళ అక్రమ దందాను అరికట్టాలని సహజ వనరులు కాపాడాలని డిమాండ్ చేస్తా ఉన్నాము ఎం ఆర్ పి ఎస్ సీనియర్ నాయకులు రామ్ చందర్ మాదిగ సిపిఐ ఎంఎల్ జిల్లా కమిటీ సభ్యులు గంధం శంకర్ మండల కార్యదర్శి ఆకునూరి జగన్ రాజుపాల్గొన్నారు.

# ఉర్సే ఖాద్రీ.. ఉర్స్ శాసహాబ్ ఖిబ్లా అలైహిరహ్మను విజయవంతం చేయండి...







**కరీంనగర్, డిసెంబర్ 17 (పీసీడబ్ల్యూ న్యూస్):** నగరంలోని షా సాహబ్ మొహల్లాలో బుధవారం నుండి శుక్రవారం వరకు జరిగే ఉర్సే ఖాద్రి, ఉర్స్ షా సాహబ్ అలైహిరహ్మా ఆధ్యాత్మిక సదస్సులను విజయవంతం చేయాలని సయ్యద్ షా హాశిరొద్దీన్ ఖాద్రీ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాలలో భాగంగా ఉర్స్ హజ్రత్ మీరా సయ్యద్ షా తాజ్ ఉద్దీన్ ఖాద్రీ అల్ జిలానీ అలైహిర్రహ్మా, ఉర్స్ హజ్రత్ మీరా సయ్యద్ షా అబ్దుల్లా క్వాద్రీ అల్ జిలానీ అలైహిర్రహ్మా, ఉర్స్ హజ్రత్ మీరా సయ్యద్ షా ఖాజా మొహియుద్దీన్ క్వాద్రీ అల్ జిలానీ అలైహిర్రహ్మా, ఉర్స్ హజ్రత్ మీరా సయ్యద్ షా గౌస్ మొహియుద్దీన్ క్వాద్రీ అల్ జిలానీ అలైహిర్రహ్మా ఉర్స్ ఉత్సవాలు 18డిసెంబర్ బుధవారం, 19డిసెంబర్ గురువారం, 20డిసెంబర్ శుక్రవారం వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. నేడు 18వ తేదీ బుధవారం ఇషా నమాజు అనంతరం జామా మసీద్ ప్రాంగణంలో ఫజర్ గుసుల్ షరీఫ్ మజార్ పాక్, నాత్ షరీఫ్, మనఖబత్ కార్యక్రమం, ఖానా? షా సాహబ్, దర్గా సయ్యద్ అలీ షా సాహబ్ వద్ద జరుగుతుందన్నారు. 19డిసెంబర్ గురువారం ఇషా నమాజు అనంతరం జామా మస్జిద్ లో జల్సా ఫైజానే గౌసే అజం రజియల్లాహు అన్హూ ఆధ్యాత్మిక సదస్సు జరుగుతుందన్నారు. జల్సా అనంతరం లంగర్ పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు.డిసెంబర్ 20న శుక్రవారం రోజు అసర్ తర్వాత జామా మసీదు వద్ద సందల్ షరీఫ్ దర్గా సయ్యద్ అలీ షా సాహెబ్ (షా సాహెబ్ వీధి సమీపంలోని ఖానా? షా సాహబ్ వద్ద మగ్రిబ్ ఫాతేహా అనంతరం ఫాతేహా లంగర్ అన్నదానంతో పాటు మహిఫిల్ సమా కార్యక్రమం అల్హాజ్ సయ్యద్ షా ఖాజా మొహియుద్దీన్ క్వాద్రీ అల్ జిలానీ సాహబ్ (కమల్ పాషా) అధ్యక్షతన జరుగుతుందన్నారు. ఖలీఫా హుజూర్ షంషుల్ మశాయిఖ్, సహజాదా గరీబ్ నవాజ్ హజ్రత్ అల్లమా సయ్యద్ హమ్మద్ ఉల్ హసన్ చిష్టి క్వాద్రీ సాహబ్ (అజ్మీర్ షరీఫ్) పర్యవేక్షణలో, హజ్రత్ అల్లామా మౌలానా ముఫ్తీ మొహమ్మద్‌షాయన్ రజా క్వాద్రీ ఖిబ్లా బయాన్ ప్రసంగం ఉటుందన్నారు. పెద్ద ఎత్తున సున్నీ ముస్లిం సమాజం హాజరై ఈ ఆధ్యాత్మిక సదస్సులను, కార్యక్రమాలను విజయవంతం చేయాలని సయ్యద్ షా హాశిరొద్దీన్ ఖాద్రీ కోరారు.

# తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం నిరవదిక సమ్మె కొనసాగిస్తున్న వారికి సంఘీభావం

**● తెలియజేసిన తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్**

**జగిత్యాల, డిసెంబర్17 (పిసిడబ్ల్యూన్యూస్):** జగిత్యాల పట్టణం లో ని తాసిల్ చౌరస్తా వద్ద తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం సమ్మె కొన సాగిస్తున్న వారికి మద్దతుగా దావ వసంత మాట్లాడుతూఎన్నికలసమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే గంటలోనే మీ సమస్యలు నెరవేరుస్తామని ఆనాడు రేవంత్ రెడ్డివాగ్దానంచేశారుకానీ,సంవత్సరమైనా వారి డిమాండ్లు పరిష్కరించలేదని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక వాళ్ళు సీట్లోకి మిమ్మల్ని రోడ్ల మీదికి కూర్చోబెట్టారు అని అన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల డిమాండ్లు నేరావేరే వరకు బిఆర్ఎస్ పార్టీ పక్షాన మేము మీకు అండగా ఉంటామని,వాళ్లకు ధైర్యం చెప్పారు.వారి వెంట పట్టణ అధ్యక్షులు గట్టు సతీష్ మజీ జెడ్పీ వైస్ చైర్మన్ హరి చరణ్ రావు మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ శీలం ప్రియాంక ప్రవీణ్ అర్బన్ రూరల్ మండలా ఆధ్యక్షులు తుమ్మ గంగాధర్,ఆనందరావు పట్టణ ప్రధాన కార్యదర్శి ఆనందరావు పట్టణ ఉపాధ్యక్షులు వోల్లం మల్లేష్ బిఆర్ఎస్ కౌన్సిలర్లు దేవేందర్ నాయక్ అవరి శివకేశరీ బాబు నాయకులు ఎల్లాల దామోదర్ రావు చిట్ల రమణ , వెంకటేశ్వరావు గంగా రెడ్డి హరీష్ సనీత్ రావు ప్రణయ్ నగేష్ ప్రతాప్ గంగ రెడ్డి భగవన్ సాయి బాలే చందు,వేణు మాధవ్ చింతల గంగాధర్ రిజ్వాన్ నక్క గంగాధర్ బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# జమిలీ ఎన్నికలు దేశానికి అనర్థదాయకం (రాజ్యాంగస్ఫూర్తికి బీటలు వారే పరిణామాలు ఎదురవుతాయి)

**- జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య**



**కరీంనగర్ జిల్లా ప్రతినిథి, డిసెంబర్ 17(పీసీడబ్ల్యూ న్యూస్):** తిమ్మాపూర్:దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన కొన్నాళ్ళ వరకు అయిదేళ్లకోసారి జమిలీ ఎన్నికలు జరిగినా ప్రజాస్వామ్య విలువలు పూర్తిగా విఫలం కావడం వలన దేశ రాష్ట్ర స్థానిక ప్రభుత్వా లకు నిరంతర ప్రజా స్వామ్య ఎన్నికలు ఎప్పటికప్పుడు జరుపుకుంటున్న వ్యవస్థగా వుందని జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య పేర్కొన్నారు.దేశ వ్యాప్తంగా ఒకే సారి అన్ని ఎన్నికలు పూర్తి చేయాలనుకోవడం అరంభంలో సాధ్యం అయినట్టుగా భవిష్యత్తు ఎన్నికలు కూడా అదే తీరుగా జరిగే అవకాశం వుండదన్నారు. మధ్యలో ప్రభుత్వం పడిపోయిన సందర్భంలో ఎన్నికలకు వెళ్ళాల్సి వస్తే మిగిలిన గడువుకు మాత్రమే ఎన్నికలు నిర్వహించ డం జరుగుతుందన్నా రు. జమిలీ అనేది జంబ లకిడి పంబ అయితే మధ్యంతర ఎన్నికలు వస్తే పంబ లకిడి జంబ గా మారుతుందన్నారు. దేశ వ్యాప్తంగా స్థానిక సంస్థల స్వపరిపాలన నిర్దిష్టంగా లేదని 1993 లో 73వ రాజ్యాంగ సవరణ ద్వారా ఏడాదికి 4సార్లు గ్రామసభ తప్పని సరి చేసినప్పటికీ అమలు చేయకుండా వాటి హక్కులు కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల చేతుల్లో పెట్టుకున్నాయని ఎన్నికలు వున్నా లేకున్నా దేశవ్యాప్తంగా గ్రామాలు పట్టణాలు నగరాల్లో ప్రజలతో వార్డు కమిటీలు డివిజన్ కమిటీలు ఏర్పాటు చేసి ప్రజా వాణి నిర్ణయాలు అజెండాగా అమలు చేయాల్సి వుండగా వాటిని పూర్తిగా అమలు చేయకుండా 75 గణతంత్ర దినోత్సవాలు పూర్తి చేసుకున్న తరుణంలో స్థానిక ప్రభుత్వాల పాలన జమిలీ కారణం గా జంబపంబ అంబ లకిడి జంబగా మారే ధోరణి వుంటుందన్నా రు. పార్టీఫిరాయింపు లతో ఆర్థికనేరగాళ్ళతో అలవిమాలిన తనంగా నిండిపోతున్న చట్ట సభలు జమిలీతో మరింత నేతిబీర అవుతాయని జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య పేర్కొన్నారు.లోక్ సభలో 542/233 రాజ్యసభలో 234/108 స్థానాలు కలిగిన కేంద్ర ప్రభుత్వం జమిలీకి తెరతీయడం క్రియాశీలక రాజకీయ శిరచ్ఛేదంగా వుందన్నారు. ప్రాంతీయ పార్టీల ఉనికి పూర్తిగా దెబ్బతినే ప్రమాదం వుంటుందన్నారు. దేశంలో ఏదో ఒక జాతీయ పార్టీకి కొమ్ము కాయాల్సిన దుస్థితి స్థానిక ప్రభుత్వాల వరకు ఈ చీడ దాపురిస్తుందన్నారు. రాజ్యాంగ స్ఫూర్తికి బీటలు వారే అప్రజాస్వామిక విధానాలు జమిలీ వ్యవస్థలో ఎదురవు తాయన్నారు. ప్రపంచంలో 40కోట్ల జనాభా కలిగిన కెనడా 10కోట్ల జనాభా కలిగిన స్వీడన్ దేశాల్లో తప్ప మరెక్కడా జమిలీ నిర్వహణ లేదన్నారు. 142కోట్ల జనాభా కలిగిన భారత దేశంలో నిరంతర ప్రజాస్వామ్య ప్రక్రియ నిర్వహణ లేకుంటే నియంతృత్వ పోకడలు ఏర్పడి వినాశనానికి దారి తీస్తాయన్నారు.

# దళిత రైతు దీక్షకు సంఘీభావం తెలిపిన మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యా నాయక్



**కురవి, డిసెంబర్13(పి.సి డబ్ల్యూ న్యూస్):**అర్హులైన రైతుల ందరికీ రుణమాఫీ చేయాలని, రెండులక్షల రూపాయల లోపే రుణం ఉన్నా మాఫీ కానీ రైతులందరి రుణాలను ప్రభుత్వం తక్షణమే మాఫీ చేయాలనే డిమాండ్ తో, కురవి మండల కేంద్రంలోని దేవాలయం సెంటర్ లో రిలేనిరాహారదీక్ష చేస్తున్న తట్టుపల్లి గ్రామానికి చెందిన దళితరైతు బేతమల్ల సహదేవ్ దీక్షకు డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్, బిఆర్ఎస్ నాయకులు తమ సంపూర్ణ సంఘీభావాన్ని ప్రకటించారు. కురవి ఆలయం సెంటర్ లోని దీక్షా శిబిరాన్ని సందర్శించి సహదేవ్ కు పూలమాల వేసి తమ మద్దతును తెలిపారు.

# కష్టపడి ఉద్యోగాలు సంపాదించిన ఉబిది రాజుకుమార్, కళ్ళెం సాగర్‌లను సత్కరించిన కాంగ్రెస్ నాయకులు

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 17 (పీసీడబ్ల్యూ న్యూస్):** తిమ్మాపూర్:ఇటీవల వెలువడిన SSC GD ఫలితాలలో తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీ గ్రామానికి చెందిన ఉబిది రాజు కుమార్( CISF), కళ్లెం సాగర్(BSF)లు తమ వంతు ప్రతిభ కనబరిచి సాయుధ బలగలలో ఉద్యోగం సాధించడం జరిగింది. వీరిని రామకృష్ణ కాలనీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామంలో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మాచర్ల అంజయ్య, అలువాల కుమార్, దావు సంపత్ రెడ్డి, మాచర్ల శ్రీనివాస్ గౌడ్, కొమ్మెర మల్లారెడ్డి మరియు యువజన కాంగ్రెస్ మానకొండూర్ నియోజకవర్గ.ప్రధాన



కార్యదర్శి ఆవుల మహేష్ చంద్ర,ఆలువాల సంపత్, సోషల్ మీడియా ఇంచార్జి మెంగని తిరుపతి మొదలైన వారు పాల్గొనడం జరిగింది. ఆ తరువాత వారు మాట్లాడుతూ గ్రామానికి ఒక మంచి పేరును తీసుకొచ్చినందుకు ఇరువురికి ప్రతేక ధన్యవాదాలు తెలిపారు. వీరిని ఆదర్శంగా తీసుకొని గ్రామంలో యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా ఇలాగే ముమ్ముందు వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచి తమదైన శైలిలో సత్తా చాటాలని కోరారు. ఇలాంటి యువలకు మరియు విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ తరపున ఎల్లప్పుడూ అండగా ఉండి ప్రోత్సహిస్తామని కొనియాడారు.

## సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



**జగిత్యాల, డిసెంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల జిల్లాలో రూరల్ మండలం హనుమాజీపేట గ్రామంలోగుట్ట పైన ఉన్న రామాలయానికి నూతన సీసీ రోడ్డునిర్మాణానికి నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ఎంపీ ఫండ్స్ ద్వారా నిధులు మంజూరయ్యాయి. దానికి సంబంధించిన రోడ్డు పనులను మంగళవారంజగిత్యాల నియోజకవర్గం బీజేపీ నాయకురాలు భోగశ్రావణి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు.

## సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



**జగిత్యాల, డిసెంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల జిల్లాలో రాయికల్ పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం కలెక్టర్ సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈ సందర్భంగా V.P సేవలు, ఆన్లైన్ రిజిస్టర్లను, ఆసుపత్రిలో ప్రసూతి సేవలను తదితర వాటిని పరిశీలించారు. వైద్య సేవలను మెరుగు పరచాలని,డాక్టర్లు సమయపాలన పాటించాలని ఆదేశించారు.పేషెంట్లను కలిసి వారి ఆరోగ్య వివరాలు, హాస్పిటల్స్ సిబ్బంది వ్యవహరించే తీరును అడిగి తెలుసుకున్నారు.ఆయన వెంట పలువురు అధికారులున్నారు.

## మన ఊరు..మన బడిపై శాసన మండలిలో ప్రస్తావన

- మొదలు పెట్టిన పనులకు బిల్లులు చెల్లించాలని గుత్తా సుఖేందర్‌రెడ్డి సూచన



**హైదరాబాద్,డిసెంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన మన ఊరు మన బడి పథకాన్ని మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి శాసనమండలిలో ప్రస్తావించారు. మన ఊరు మన బడి పథకం కింద మొదలుపెట్టిన పాఠశాలల బిల్లులు చెల్లించి, ఆ పాఠశాలలను పూర్తి చేయండి అని కాంగ్రెస్ ప్రభుత్వానికి గుత్తా సుఖేందర్ రెడ్డి సూచించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన మన ఊరు మన బడి పథకం కింద చాలా గ్రామాల్లో పాఠశాల భవనాలు అసంపూర్తిగా ఉన్నాయని తెలిపారు. కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించాల్సిన అవసరం ఉందని, ఉదాహరణకు నా ఊర్లోనే మన ఊరు మన బడి పథకం కింద జిల్లా పరిషత్ హైస్కూల్‌ను తీసుకున్నారని, స్లాబ్ వేశారు. గోడలు, కిటికీలు లేవు. ఇప్పుడు కొత్త ప్రభుత్వం.. ఆ పథకాన్ని అమ్మ ఆదర్శ పాఠశాలలుగా మార్చిందని పేర్కొన్నారు. అసంపూర్తిగా మిగిలి ఉన్న భవనాలను పూర్తి చేస్తే బాగుంటుందని అన్నారు. కాబట్టి మీరు మన ఊరు మన బడి పథకం కింద నిర్మించిన భవనాల కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించాలన్నారు. అంతేకాకుండా మిగిలి ఉన్న పనులను వీలైనంత త్వరగా పూర్తి చేస్తే బాగుంటుందని పేర్కొన్నారు. పిల్లలు చెట్ల కింద కూర్చొనే పరిస్థితి వచ్చిందని, ఎందుకంటే చాలా చోట్ల భవనాలు సగం నిర్మాణాల వద్దే ఆగిపోయాయని గుత్తా సుఖేందర్ రెడ్డి తెలిపారు. స్పెషల్ డ్రైవ్ కింద ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని వీటిని పూర్తి చేయాలని మంత్రి దామోదర రాజనర్సింహ దృష్టికి మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తీసుకెళ్లారు.

## మెడికల్ పీజీ అభ్యర్థులకు ఊరట

**హైదరాబాద్,డిసెంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):**మెడికల్ పీజీ అభ్యర్థులకు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. తెలంగాణ స్థానికత ఉండి ఇతర రాష్ట్రాల్లో ఎంబీబీఎస్, బీడీఎస్ చదివినా, తెలంగాణ స్థానికత లేకుండా ఇక్కడ ఎంబీబీఎస్, బీడీఎస్ చదివిన వారిని కూడా స్థానికులుగా పరిగణించాలని హైకోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఇందుకు సంబంధించిన ప్రభుత్వ జీవోను హైకోర్టు నిలిపివేసింది. ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 140ని సవరణ చేయాలని గతంలోనే ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ప్రభుత్వ జీవోను సవాల్ చేస్తూ మెడికల్ పీజీ విద్యార్థులు హైకోర్టును ఆశ్రయించారు. జీవో 140 ప్రకారం 6వ తరగతి నుంచి 12వ తరగతి వరకు తెలంగాణలో చదవడంతో పాటు ఎంబీబీఎస్ కూడా ఇక్కడే పూర్తి చేసిన వారికి తెలంగాణ స్థానికత కల్పిస్తారు. ఈ జీవో అమలను ప్రస్తుతం హైకోర్టు నిలిపివేసింది.



## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 17(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సూచనల మేరకు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంప వెంకన్న ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు.నాయకులు మాట్లాడుతూ లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, అమానవీయ, అణిచివేత విధానాలకు నిరసనగా... రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పుల్లెల లక్ష్మన్,న్యాత సుధాకర్, గొల్లపల్లి రవి,కొట్టే భూమయ్య, జక్కన్న పెల్లి సత్తయ్య, సంధవేని ప్రశాంత్, బోయిని బాలయ్య,తేళ్ల తిరుపతి, బొడ్డు బాలయ్య, ఈదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్లు కూల్చారు సరే...

- మరీ ఇఎంఐలు ఎవరు కడతారు..? : ఎమ్మెల్సీ కవిత
- కొద్దిగా మానవత్వాన్ని చాటుకోండి



**హైదరాబాద్,డిసెంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం కూలగొట్టిన ఇండ్లకు బ్యాంకు నుంచి అప్పులకు ఇఎంఐలు ఉంటే సీఎం రేవంత్‌రెడ్డి కడతాడా అని ఎమ్మెల్సీ కవిత ప్రశ్నించారు. మూసీ అభివృద్ధి కోసం మూసీ రివర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ద్వారా డీపీఆర్ చేస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు శాసనమండలిలో ప్రస్తావించగా.. ఎమ్మెల్సీ కవిత పలు అంశాలపై ప్రశ్నలు సంధించారు. మూసీ నది విషయంలో డీపీఆర్ ఆధారంగా అంచనా వ్యయాలు ఉంటాయని ప్రభుత్వం చెబుతోంది. కానీ రూ. 4100 కోట్లు కావాలని ప్రపంచ బ్యాంకును ప్రభుత్వ ఆశ్రయించినట్లు మాకు నిర్దిష్టమైన సమాచారం ఉంది. ప్రపంచ బ్యాంకును ప్రభుత్వం ఆశ్రయించిన విషయం వాస్తవమా కాదా..? డీపీఆర్ తయారు కాలేదని ప్రభుత్వం ఈ రోజు సభకు చెప్పింది. ఏ తేదీన ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు సాయం కోరుతూ ప్రతిపాదనలు పంపించింది. మూసీ కోసం రూ. 14,100 కోట్ల వ్యయం అవుతుందని, నిధులతో పాటు అనుమతులు ఇప్పించాలని ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని ఏ ప్రాతిపదికన అడిగారు. ఒక వేళ కేంద్రాన్ని సాయం కోరడం, ప్రపంచ బ్యాంకు సాయం కోరడం వాస్తవమైతే సభను, ప్రజలను ఎందుకు తప్పుదోవపట్టిస్తున్నారు..? సభను తప్పుదోవ పట్టిస్తే అవసరమైతే ప్రివిలేజ్ మోషన్‌ను ప్రవేశపెడుతాం అని కవిత హెచ్చరించారు. మూసీ నదిగర్భంలో నివసించే 309 కుటుంబాలు వాళ్లంతట వాళ్లు ఖాళీ చేసి వెళ్లిపోయారని ప్రభుత్వం చెబుతుందన్నారు. కానీ హృదయవిదారకమైన వీడియోలను చూస్తే ప్రభుత్వం చెబుతున్నది అవసస్తవమని స్పష్టమవుతుందని అన్నారు. ఆ 309 కుటుంబాలు సమ్మతిస్తూ ఏవైనా పత్రాలపై సంతకాలు చేసి ఉంటే అవి సభకు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 181 కుటుంబాలు తామంతట తామే కూల్చేసుకొని వెళ్లిపోయారని ప్రభుత్వం చెబుతోందని, ఇది వినడానికి కూడా హాస్యాస్పదంగా ఉందన్నారు. మూసీ నిర్వాసితుల విషయంలో మానవీయ కోణంలో ఆలోచించాలి అని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎమ్మెల్సీ కవిత సూచించారు.

## తప్పిపోయిన అబ్బాయిని 10 గంటలలోనే పట్టుకున్న పోలీసులు అభినందించిన ఎస్పీ అశోక్ కుమార్



**జగిత్యాల, టౌన్ డిసెంబర్(పీసీడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల జిల్లా మెట్ పల్లిలోని ఆదర్శ నగర్ కు చెందిన నాంపల్లి శ్రీరామన్ (17) కనబడుటలేదని పోలీస్ స్టేషన్లో తండ్రి ఫిర్యాదు ఇవ్వగా వెంటనే మిస్సింగ్ కింద కేసు నమోదు చేసి మెట్ పల్లి సీఐ ఆదేశాల మేరకు SI మెట్పల్లి రెండు బృందాలుగా ఏర్పడి ఒక బృందం జగిత్యాల వైపు మరొక బృందాన్ని నిజామాబాద్ వైపు పంపించి వెతికించగా CDR టెక్నాలజీని ఉపయోగించి మిస్సయిన అబ్బాయి పెద్దపల్లి జిల్లాలోని కొలనూరు రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్నాడనే సమాచారం రాగా వెంటనే పోత్క పల్లి పోలీస్ స్టేషన్‌కి చెందిన బ్లూ కోర్ట్ కానిస్టేబుల్ శంకరును అలర్ట్ చేయగా అతని సహాయంతో ఆ అబ్బాయిని పట్టుకున్నారు. మిస్సయిన అబ్బాయిని 10 గంటల్లోనే ట్రేస్ చేసిన మెట్పల్లి సీఐ ఏ నిరంజన్ రెడ్డి మెట్పల్లి, ఎస్ఐ పి కిరణ్ కుమార్ పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మెట్పల్లి డీఎస్పీలు అభినందించారు.

## అనాధ వృద్ధుడిని చేరదీసిన స్పందన అనాధ వృద్ధుల ఆశ్రమం



**రామడుగు, డిసెంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండలం వెలిచాలగ్రామంలో ఉన్న స్పందన అనాధ వృద్ధుల ఆశ్రయం గత కొద్ది రోజుల నుండి కరీంనగర్ బస్టాండ్ లో బిక్షాటన చేస్తూ ఉంటున్న దాసరి సమ్మయ్యఅనే వృద్ధుడు ఇతనికి రెండు కాళ్లు పనిచేయడం లేదు ఎవరైనా ఉన్నారో లేదో కూడా మనకు ఇంకా విషయాలు తెలియపరచలేదు కరీంనగర్ బస్టాండ్ లో ఉన్న పోలీస్ డిపార్ట్మెంట్ వారు స్పందన అనాధ వృద్ధ ఆశ్రమానికి సమాచారం ఇవ్వగా ఆశ్రమం వారు వెంటనే స్పందించి ఆశ్రమం తీసుకువెళ్లి మంచిగా స్నానం చేపిచ్చారు కడుపు నింపుకోవడానికి ఎన్నో కష్టాలు పడుతున్న కాళ్లు లేని దాసరి సమ్మయ్యను చేరదీసినందుకు బస్టాండ్ పోలీసు వారు స్పందన అనాధ ఆశ్రమ నిర్వాహకులు మంచికట్ల శ్రీనివాస్ ని అభినందించారుఈ కార్యక్రమంలో ఎస్సై లక్పతి బి. కవిత ఏ. మానస ఆశ్రమానికి సమాచారం ఇచ్చారు.

## పంచాయతీ కార్మికులను అడ్డుకున్న పోలీసులు



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 17(పీసీడబ్ల్యూ న్యూస్):** తిమ్మాపూర్: గ్రామీణ ప్రాంతాలలో గ్రామపంచాయతీ లలో పని చేస్తున్న కార్మికుల న్యాయమైన కోర్కెలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తీర్చాలని సీపీఐ మండల కార్యదర్శి బోయిని తిరుపతి అన్నారు. తమ కోర్కెల సాధన కోసం నిర్వహించిన చలో హైద రాబాద్ కార్యక్రమానికి వెళ్తున్న పంచాయతీ కార్మికులను అడ్డు కొని ఎల్ఎండి పోలీసు స్టేషన్ కు తరలించారు.వారి కిసంఘీ భావనగా వారిని అక్రమంగాఅరెస్టు చేసినందుకు మద్దతుగా నిలిచారు

## గ్రానైట్ తరలిస్తున్న నిబంధనలు పాటించని మైనింగ్ వాహనాలకు జరిమానా



**జగిత్యాల, డిసెంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల జిల్లాలో మైనింగ్ ఏడి జై సింగ్, మోటారు వెహికిల్ ఇన్స్పెక్టర్, రాయల్టి ఇన్స్పెక్టర్ తిరుపతి రావులు... సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు.నిబంధనలు పాటించకుండా గ్రానైట్ తరలిస్తున్న వాహనాలకు జరిమానా విధించారు.